




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 241, పేజీలు - 09

శుక్రవారం, డిసెంబర్ 08, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati









# తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం

## - రేవంత్ సహా మంత్రుల ప్రమాణం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ తమిళిశై సౌందర రాజన్ ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ప్రమాణం చేయించారు. రేవంత్ అనే నేను అని పలకగానే స్టేడియం హోరెత్తిపోయింది. రేవంత్ తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణం చేశారు. రేవంత్ రెడ్డి తర్వాత మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర్ రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగలేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు వరుసగా ప్రమాణం చేశారు. మంత్రులందరూ ప్రమాణ స్వీకారం తర్వాత సోనియా, రాహల్ గాంధీలతో పాటు ముఖ్య నేతలందరికీ నమస్కరించారు. అయితే అందరూ సీతక్కకు ప్రత్యేక గౌరవం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సోనియా లేచి నిలబడి ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని మాట్లాడారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక కూడా సీతక్కను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత సీతక్క పార్టీ కష్టపడ్డారు. భారత్ జోడో యాత్రలో కూడా కీలక పాత్ర పోషించారు. మహిళా కాంగ్రెస్ కీలక బాధ్యతల్లో ఉన్నారు. పైగా ఆమె నక్సల్ ఉద్యమం నుంచి ప్రజా రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే సీతక్కపై అందరూ ప్రత్యేకమైన గౌరవం చూపించారు. ఆమె ప్రస్థానం స్ఫూర్తిదాయకంగా ఉండటం వల్ల ప్రతి సందర్భంలోనూ సీతక్క ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేతలందరూ తరలి వచ్చారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇతర నేతలు కూడా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎల్బీ స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యమైన నేతలందరూ తరలి రావడంతో హైదరాబాద్ మొత్తం సందడిగా మారింది. ముందుగా పార్టీ అగ్రనేత సోనియాగాంధీతో కలిసి ప్రత్యేక వాహనంలో రేవంత్ వేదిక వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనేతలు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణ నూతన స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఆయన మంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయన్ను స్పీకర్‌గా ఎంపిక చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.

### ప్రచారంలో ఉన్న మంత్రుల శాఖలు ఇలా ఉన్నాయి..

ఉత్తమ్ కుమార్‌రెడ్డి - హోం మంత్రి
మల్లు భట్టి విక్రమార్క- రెవెన్యూ మంత్రి
దుద్దిళ్ల శ్రీధర్‌బాబు- ఆర్థికశాఖ మంత్రి
కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి- పురపాలక శాఖ మంత్రి
సీతక్క- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి
కొండా సురేఖ- స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి
పొన్నం ప్రభాకర్- బీసీ సంక్షేమ శాఖ మంత్రి
తుమ్మల నాగేశ్వరరావు- రోడ్లు, భవనాల శాఖ మంత్రి
జూపల్లి కృష్ణారావు- పౌర సరఫరాల శాఖ మంత్రి
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి- నీటిపారుదలశాఖ మంత్రి
దామోదర రాజనర్సింహా- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

## ముగిసిన తొలి కేబినెట్ భేటీ

### - ఈ అంశాలపైనే చర్చలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం సమావేశం అయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగిన తొలి మంత్రివర్గ సమావేశం ఇదే. తెలంగాణ సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గురువారం కొత్తగా ప్రమాణం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా 11 మంది మంత్రులు, సీఎస్ శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆరు గ్యారంటీల అమలుపై చర్చలు చేసినట్లు తెలుస్తోంది. ప్రజా

6లో ▶

## నా పేరుకి ముందు తరవాత గౌరవ వాచకాలొద్దు

### - నేనూ సామాన్య కార్యకర్తనే అన్న ప్రధాని



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ ఎంపీలకు కీలక సూచనలు చేశారు. పార్లమెంట్‌లో తనను పదేపదే "గౌరవనీయులైన మోదీ గారు" అని సంబోధించకూడదని వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన బీజేపీ పార్లమెంటరీ పార్టీ మీటింగ్‌లో ఇలా సూచించారు మోదీ. తన పేరుకి ముందు, వెనక ఎలాంటి గౌరవ వాచకాలు వాడకూడదని తేల్చి చెప్పారు. ఇలా చేయడం వల్ల దేశ పౌరులకు, తనకు మధ్య దూరం పెంచినట్టవుతుందని స్పష్టం చేశారు. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనే అని, ప్రజలంతా తనను కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారని చెప్పారు. పార్టీ నేతలు కూడా తనను అలాగే భావించాలని కోరారు. నేను పార్టీలో ఓ చిన్న కార్యకర్తను. ప్రజలు నన్ను వాళ్ల కుటుంబ సభ్యుడిగా భావిస్తున్నారు. నా పేరుకి ముందు శ్రీ, ఆదరణీయ అని గౌరవ వాచకాలు జోడించొద్దు. ఇలా పిలవడం వల్ల ప్రజలకు, నాకు మధ్య దూరం పెరుగుతుందన్నారు ప్రధాని. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో పార్టీ విజయంపై నేతలతో మాట్లాడారు ప్రధాని మోదీ. ఇది టీమ్ స్పిరిట్‌కి నిదర్శనమని వెల్లడించారు. ఇదే స్ఫూర్తితో

6లో ▶

## అద్దె చెల్లించరు కరెంట్ బిల్లు కట్టరు

### - బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షాపింగ్ మాల్ సీజ్



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లోని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాల్ కు ఆర్టీసీ అధికారులు నోటీసులు ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి జీవన్ మాల్ అనే షాపింగ్ మాల్ ఉంది. అయితే, ఆర్టీసీకి సంబంధించిన స్థలంలో జీవన్ రెడ్డి ఈ మాల్ నిర్మించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆర్టీసీకి జీవన్ మాల్ ఎనిమిది కోట్ల రూపాయలను బకాయి పడ్డట్లు సమాచారం. రూ. 8 కోట్ల బకాయిలు చెల్లించని కారణంగా ఏ క్షణమైనా సీజ్ చేస్తామని మాల్ ఎదుట మైక్ లో అనౌన్స్ చేశారు అధికారులు. దీంతో షాపింగ్ కాంప్లెక్స్ లో ఉన్న వ్యాపారస్తులకు ఖాళీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో మాల్ వ్యాపారంలో అయోమయంలో ఉన్నారు. మరోవైపు మాల్ ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్టీసీ అధికారులు సిద్ధమవుతున్నారు. జీవన్ రెడ్డి మాల్ కు విద్యుత్ సరఫరా కూడా నిలిపివేశారు. విద్యుత్ శాఖకు రూ. 2 కోట్ల బకాయి ఉండడంతో గతంలో నోటీసులు అందించారు. అయితే బకాయిలు

6లో ▶

## ఆపరేషన్ కేసీఆర్ షురూ.?

### - కాళేశ్వరంపై ఏసీబీకి కంప్లైంట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరిన తొలిరోజే గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్‌పై ఫిర్యాదు నమోదైంది. తెలంగాణలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా చెప్పుకునే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవినీతి జరిగిందని దానిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలంటూ ఏసీబీకి హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ ఫిర్యాదు చేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ అవినీతి విషయంలో మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పోలవరం కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాగు, సాగు నీటి ప్రాజెక్టు పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా ఆర్థిక అవతవకలు జరిగాయని, నకిలీ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందని భాస్కర్ ఆరోపించారు. తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్ణయం జరిగిందని భాస్కర్ ఆరోపించారు. మొత్తం ప్రాజెక్టు పనులు 7 లింకుల కింద 228 ప్యాకేజీలు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అయితే పనులు జరుగుతున్న

6లో ▶

## ఆ ఒక్కటే మైనస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మా అబ్బాయి అంత మంచోడు మరొకడు ఉండడు. వాడికి ఒకటే సుగుణం. ఒకరు చెబితే వినడు. తనంతటతాను తెలుసుకోడు. ఈ తెలుగు సామెత సీఎం కేసీఆర్‌కు మాత్రం ఖచ్చితంగా అతికినట్లు సరిపోతుంది. ఇప్పుడు తెలంగాణ అంతటా ఇదే చర్చ. కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన పాలనలో సంక్షేమానికి కొదవలేదు. అభివృద్ధికి తిరుగులేదు. ఇటు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అటు ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కేసీఆర్ కృషి చేశారనే చెప్పాలి. తెలంగాణలో భూములకు సాగునీరు అందించి అందరి మన్ననలను పొందారు. ఎకరా లక్ష విలువ కూడా చేయని కోట్ల రూపాయల విలువ తెచ్చి పెట్టాడు.

6లో ▶

## ఏపీ భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన కూటమి

### - విశాఖలో పవన్ కీలక వ్యాఖ్యలు



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** యువతరం కోసమే తన ఆలోచన అని జనసేన అధినేత పవన్ కల్యాణ అన్నారు. విశాఖలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర తనకు ఓనమాలు నేర్పిందన్నారు. ఈ ప్రాంతం అందరినీ అక్కున చేర్చుకుందన్నారు. తాను ఇక్కడకు ఓటమి పాలయినా భయపడేది లేదన్నారు. బాధపడేది ఉండదన్నారు. ఇక్కడి వారు వలసలు పోతున్నారని, అవి ఆగాలంటే కొత్త ప్రభుత్వం రావాలని పవన్ కల్యాణ్ కోరారు. అధికారం కోసం తాను ఓట్లు అడగనని, మార్పు కోసమే తాను ఓట్లు అడుగుతున్నానని ఆయన చెప్పారు. గాజువాకలో ఓడిపోతే తాను పెద్దగా ఫీల్ కాలేదన్నారు. కానీ విశాఖ వచ్చిన రోజు రెండు లక్షల మంది వచ్చారని, ఆ ప్రేమ తనకు కన్నీళ్లు తెప్పించిందన్నారు. తాను

6లో ▶

## జగన్‌కు కేంద్రం గుడ్ న్యూస్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** మిఛౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో అతి భారీ వర్షాలు కురిశాయి. పెద్ద ఎత్తున పంట నీటి పాలయింది. పంట నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పంట నష్టం వివరాలు నమోదు చేస్తోంది. దీనికి సంబంధించిన అంచనాలు రూపొందించి, రైతులకు పంటల భీమా, ఇన్‌పుట్ సబ్సిడీ ప్రయోజనాలు కల్పించాలని నిర్ణయించింది.పొరుగునే ఉన్న తమిళనాడులోనూ ఇదే పరిస్థితి నెలకొన్న విషయం తెలిసిందే. చెన్నై నగరం మూడు రోజులుగా వరదనీటిలోనే

6లో ▶

## ఢిల్లీలో చైనా న్యుమోనియా తరహా కేసులు

### - కేంద్రం కీలక ప్రకటన

- చైనాను కలవరపెడుతున్న మైకోప్లాస్మా న్యుమోనియా
- ఢిల్లీ ఎయిమ్స్‌లో వెలుగు చూసిన ఏడు కేసులు
- కేంద్ర ఆరోగ్యశాఖ కీలక ప్రకటన

6లో ▶




## మహిళలకు రేవంత్ సర్కార్ శుభవార్త

### - డిసెంబర్ 9నుండి ఫ్రీ జర్నీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** డిసెంబర్ 9న సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయనున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆరోగ్య శ్రీ

6లో ▶

## ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బి.సీ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కర్రె సత్యనారాయణ నియామకం



కాప్రా (ప్రశ్న న్యూస్)ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బి.సీ. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడిగా కర్రె సత్యనారాయణ. 7వ తేదీన హైదరాబాద్ లోని కుషాయిగూడ రాష్ట్ర కార్యాలయంలోరాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు జే క్రాంతి రుద్రనేత్రుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులుగా కర్రే సత్యనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు కర్రే సత్యనారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్నురాష్ట్ర అధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన సందర్భంగా వారికిశుభాకాంక్షలు తెలుపుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, అలాగేరాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ఎక్కువ కృషి చేయాలని

## వర్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జోరుగా డబ్బులు వసూల్

**- స్కాలర్షిప్ అప్లై కోసం ప్రతి ఒక్క విద్యార్థి నుంచి 100 రూపాయల వసూల్**

**వసూల్ రాజగా మారిన కాలేజీ సార్లు**

**వసూల్ రాజాలపై పై స్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా.?**

వర్ని( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోధన చేయాల్సిన సార్లు పైసా వసూల్ కు పాల్పడుతున్నారని పలువురు విమర్శలు చేస్తున్నారు. ఫ్రీగా ప్రభుత్వం స్కాలర్షిప్ ఇస్తుంది ఈ స్కాలర్షిప్ అప్లై చేయడం కోసం ఫ్రీగానే చేయాల్సి ఉండగా అక్కడున్న సార్లు మాత్రం అప్లై చేస్తామంటూ ప్రతి ఒక్క విద్యార్థుల నుంచి 100 రూపాయలు వసూలు చేస్తున్నారని వసూల్ రాజాగా మారారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్కాలర్షిప్ అప్లై కోసం పైసలు వసూలు చేస్తే, కళాశాలలో ఉన్న కంప్యూటర్లు కళాశాలలో ఉన్న జిరాక్సు కళాశాలలో ఉన్న నెట్టు ద్వారా అప్లై చేస్తే, అవన్నీ ఫ్రీగా వచ్చినప్పుడు విద్యార్థుల నుంచి ?100 ఎలా వసూలు చేస్తారని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. వసుల్ రాజగా మారిన సార్లపై జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకుంటారా. విద్యార్థుల నుంచి దారుణంగా 100 రూపాయల చొప్పున వసూలు చేస్తే వారి పరిస్థితి ఏమి కావాలని అసలే నిరుపేదలు ప్రభుత్వ కళాశాలకు వస్తుంటే వారికి వంద రూపాయలు వసూలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రవికుమార్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా ప్రభుత్వం నుంచి ఫ్రీగా స్కాలర్షిప్లు వస్తున్నాయని ఈ స్కాలర్షిప్ అప్లై కోసం బయట చేస్తే 80 రూపాయలు అవుతాయని అక్కడ సరిగా చేయడం లేదని ఇక్కడ ఉన్న సిబ్బంది విద్యార్థుల కోసం వంద రూపాయలు వసూలు చేస్తున్నామని, కళాశాలలో ఉన్న నెట్టు లేదని జిరాక్స్ మిషన్ లేవని అవి ఉపయోగించడం లేదని బయట అప్లై చేసినందుకు ఒక్కొక్క విద్యార్థి నుంచి 100 రూపాయలు వసూలు చేస్తున్నామని విద్యార్థులు శ్రేయస్సు కోసమే చేస్తున్నామని సమాధానం ఇచ్చారు.

## ఘడిల పాలనను బద్దలు కొట్టిన రేవంత్ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) దొరల పాలన నడిపించిన కేసీఆర్ పాలనకు బద్దలు కొట్టి ప్రజల పాలన తీసుకొచ్చిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు సామాన్య ప్రజలు కూడా వచ్చి మాకు సమస్యలు వివరించవచ్చు, మీడియాకు స్వేచ్ఛనివ్వని కేసీఆర్ను ఇంటికి పంపించి ప్రజా దర్బార్ గా ఓటర్లకు సూచన చేశారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల్ కేంద్రంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ మీడియాతో మాట్లాడుతూ కెసిఆర్ ఏకచత్రాధిపత్యాన్ని ప్రజలు తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న వెంటనే ఆరు గ్యారంటీల పథకాలపై సంతకాలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నాడని ఇకనుంచి ప్రజల్లోనే ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, చెలిమేల శ్రీనివాస్, సితాయిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిట్ల గంగ నరసయ్య, పిట్ల నర్సయ్య,రత్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల** నేర విచారణ మరింత సమర్థవంతంగా ఉండాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు... గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో పోలీస్ స్టేషన్ల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి.ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలి అని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన గంజాయి, మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పీడీఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభాకర్ రావు, భీమ్ రావు, డిఎస్పీ రంగ రెడ్డి,ఎస్బీ,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర్ రావు, రాజా రెడ్డి పాల్గోన్నారు.

# ఏఎంసీ పై మైనంపల్లి మార్క్ సభ్యులు,డైరెక్టర్లుగా పరిచయం

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ చైర్ పర్సన్ గా ఫిబ్రవరి 6వ తేదీన 2023 బాధితులు చేపట్టిన రాగిరి హారిక,అప్పటినుండి మైనంపల్లి సోదరిగా తన ముద్రను చాటుకునేందుకు అహర్నిశలు కష్టపడి మార్కెట్లో చోటు చేసుకున్న సంఘటనలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ జటిలమైన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, యార్డు కార్యదర్శి సహాయ సహకారంతో అష్టదిగ్బంధంలో ఉండే ట్రాఫిక్ సమస్యను పరిష్కారం చేసి కమీషన్ ఏజెంట్లకు, గ్యేన్ మర్చంట్స్ కి సమస్యలు లేకుండా తీర్చిదిద్దిన ఘనత చైర్ పర్సన్ రాగిరి హారిక కే దక్కింది. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆకస్మికంగా తన సోదరి రాగిరి హారిక బాధ్యతలు చేపట్టి తొమ్మిది నెలలు గడిచినా, ఏనాడూ తనను కలవలేదు, పలు కారణాలతో రాలేకపోవడం సమయం దొరకకపోవడంతో,నిన్న చైర్ పర్సన్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపి,చైర్ పర్సన్ కార్యాలయంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు.. బోయిన్ పల్లి మార్కెట్ మైనంపల్లి రాకతో బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో మైనంపల్లి అభిమానుల కోలాహాలంతో నిండిపోవడమే కాకుండా, బాణాసంచ కాల్చి ఆయనకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు. సికింద్రాబాద్ వెజిటేబుల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మైనంపల్లిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్లో "గ్రేట్ టు మొదలుకొని సిబ్బంది" వరకు అవినీతికి పాల్పడుతున్నారని, "ఏళ్ల తరబడి బదిలీలు లేకుండా ఇక్కడే మకాం వేసి" వారి కార్యకలాపాలకు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, అలాగే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,మిగతా సభ్యుల పై చర్యలు తీసుకోవాలని కమిటీని రద్దు చేయాలని,ఏళ్ల తరబడి బోయిన్ పల్లి మార్కెట్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని మైనంపల్లి దృష్టికి తలసాని శంకర్ యాదవ్ తీసుకెళ్లారు.



### మార్కెటింగ్ శాఖలో ఎంతమంది డైరెక్టర్స్ ?:

మార్కెటింగ్ ఆఫ్ డైరెక్టర్ వ్యవసాయ శాఖలో డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మి భాయ్ ఉన్నారా? లేక ఇతర శాఖలకి ఏమైనా బదిలీ అయ్యారా ? ఒకవేళ అదే శాఖలో ఉంటే బోయిన్ పల్లి ఏఎంసీలో నేను ఒన్ ఆఫ్ ది డైరెక్టర్ అంటూ మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావుకి పరిచయం చేసుకుంటున్న ఈ సారు ఎవరబ్బా ? అనే ప్రశ్న తెరమీదికి వచ్చింది ఎందుకంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ కమిటీ కార్యాలానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు రాకతో జనం కిక్కిరిసారు. చైర్‌బి పర్సన్ కార్యాలయం మైనంపల్లి అభిమానులతో కోలాహాలంగా మారింది. ఆ కార్యక్రమంలో ఓ వింత సంఘటన చోటు చేసుకుంది. బోయిన్ పల్లి మార్కెట్ కమిటీలో సభ్యుడిగా కొనసాగుతున్న సదరు వ్యక్తి మైనంపల్లి హనుమంతరావు సంధించిన ప్రశ్నలకు ఈ విధంగా జవాబు చెప్పారు నేను మార్కెట్లో ఒక డైరెక్టర్ అని చెప్పడం,సొంత దుకాణం కలిగి ఉందని వెల్లడించడంతో కార్యాలయంలో ఉన్న మిగతా వారందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు. తనకంటూ ఒక సొంత దుకాణం ఉందని చెప్పడంతో అందరూ నివ్వరపోయారు. ఆ మార్కెట్ శాఖలో డైరెక్టర్లు ఎంతమంది? అసలు శాఖలో ఐఏఎస్ హొదాతో డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తారు. కానీ ఆశ్చర్యమేమిటంటే రాష్ట్రంలో ఉన్న 193 మార్కెట్లో కమిటీలు ఏర్పాటు చేస్తారు. అలాని ప్రతి కమిటీలో డైరెక్టర్లుగా చెప్పుకునేసభ్యులు కోకోల్లలు. ఇప్పటికైనా ప్రధాన కార్యాలయంలో అధికార యంత్రాంగం నిద్రలేచి సమాజంలో తప్పుడు సాంకేతికాలకు ఆజ్యం పోస్తున్న సభ్యులకు అవగాహన శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కిషోర్ సార్ విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యమా.?

**ఇందు మోడల్ కళాశాల వాహనాల్లో ఇంత దారుణమా.?**

**విద్యార్థులకు నిబంధనలకు అతిక్రమించి తరలించడం ఎంతవరకు సమంజసం**

**కిషోర్ సార్ ఇది మీకు తగునాప్రజల ఆరోపణలు**

**బోధన్ ఇందూర్ మోడల్ కళాశాల వాహనాల్లో**

**ఇష్టానుసారంగా విద్యార్థులకు తరలిస్తున్నవైనం**



బోధన్ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోనే కొన్ని ప్రైవేటు పాఠశాల లోని వాహనాలు ఇష్టానుసారంగా విద్యార్థులకు తరలిస్తూ ఇబ్బంది పాలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఒకే సీట్ల లో అనేకమంది విద్యార్థులు కూర్చోపెట్టి, తరలిస్తున్న వైనం పలువురికి నువ్వేరా పరుస్తుంది. వ్యాన్ ఫీజు తో పాటు ,స్కూల్ ఫీజులు దారుణంగా వసూలు చేసే ప్రైవేటు యాజమాన్యం ఈ విధంగా ఇస్తానుసారంగా వాహనాల లో తరలిస్తే ఎలా అంటూ పలువురు ప్రశ్నించుకుంటున్నారు. నిన్నటి వరకు వంశీ స్కూల్ ప్రైవేటు పాఠశాల విజువల్ పత్రికలకు దొరికినాయి, విజువల్స్ అనగా వాహనాలలో ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఇరుకుగా విద్యార్థులకు తరలిస్తున్న ఫోటోలు పత్రికకు దొరికినాయి, నేడు అనగా గురువారం నాడు బోధన్ పట్టణం లోనే పేరుగాంచిన ఇందూరు మోడల్ పాఠశాలకు చెందిన వాహనాలలో అత్యంత దారుణంగా నిబంధనలకు వ్యతిరేకంగా పశువుల కంటే హీనంగా విద్యార్థులకు తరలిస్తున్న దృశ్యాలు పలువురిని నివ్వెరపరుస్తున్నాయి. యాజమాన్యం మాత్రం వాహనాల ఫీజు మాత్రం నిక్కచ్చిగా వసూలు చేస్తూ, ఇవ్వని పక్షంలో విద్యార్థులకు బయట నిలబెట్టి వారికి అనేక ఆంక్షలు విధించి ట్రిక్ గా పైసలు వసూలు చేసే యాజమాన్యం, విద్యార్థులకు మాత్రం ఒకే సీట్ల లో అనేకమంది విద్యార్థులను కూర్చోబెట్టి నిబంధన లకు విరుద్ధంగా తరలిస్తుంటే ఓవైపు విద్యాశాఖ అధికారులు కానీ వాహనాలు తనిఖీ చేసే అధికారులు కానీ నిద్రపోతున్నారా, నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారు ప్రైవేట్ యాజమాన్యం ఏమైనా మామూలు ఇస్తున్నారా వాటిని తీసుకొని చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారా అంటూ పలువురు ప్రశ్నించుకుంటున్నారు. ఇందూరు మోడల్ కిషోర్ సార్ ఇది మీకు తగునా పేరుగాంచిన మీరు విద్యార్థులకు ఈ విధంగా అత్యంత దారుణంగా తరలించడం సమంజసమా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి వాటిపై జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ మహిళామణులకు సర్కారు వారి శుభవార్త

**- రాష్ట్రమంతటా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు - వెంట ఆధార్ కార్డు ఉంటే తప్పనిసరిగా తీసుకెళ్లాలని సూచన**

**- డిసెంబరు 9 నుంచి గ్యారెంటీ వర్తింప చేస్తున్నామన్న మంత్రి శ్రీధర్ బాబు**







హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరికీ తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. డిసెంబర్ 9న కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజును పురస్కరించుకుని ఉచితంగా బస్సు ప్రయాణం చేయవచ్చని ఆర్థికశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. అయితే ఉచిత బస్సు ప్రయాణంపై విధి విధానాలు ప్రస్తుతానికి ఖారారు కాలేదన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్నామని, తర్వాత ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే దానిపైన చర్చించి పరిష్కరిస్తామన్నారు.

### వెంట ఆధార్ కార్డు తప్పనిసరి..

టీఆఎస్ఆర్టీసీ ప్రయాణం చేయాలనుకునే మహిళలు వెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ మేరకు మహిళలందరూ రాష్ట్రం పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయెుచ్చన్నారు.

### 6 గ్యారెంటీలను క్రమంగా అమలు..

తొలుత సచివాలయంలో గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చించామన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి మంత్రి మండలి నిర్ణయాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెల్లడించారు. పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు.

### తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ తొలి క్యాబినెట్ విశేషాలు..

1. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 9న రెండు గ్యారెంటీల అమలు
 ఒకటి మహిళలకు ఉచిత బస్సు రవాణా
 రెండోది రాజీవ్ ఆరోగ్య శ్రీ. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపుదల
2. 2014 నుంచి 2023 డిసెంబర్ 7 వరకు అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎంత నిధులు ఖర్చుచేశారో పూర్తి వివరాలు వెల్లడించాలని అధికారులకు ఆదేశాలు. ఖర్చుల వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని నిర్ణయం.
3. రెండు గ్యారెంటీలను ముందుగా అమలు. గ్యారెంటీల విషయంలో సుదీర్ఘంగా చర్చ కొనసాగింపు.
4. శుక్రవారం రెండు గ్యారెంటీలపై మరింత చర్చ. ప్రతి గ్యారెంటీపై కేబినెట్ భేటీలో సుధీర్ఘ చర్చలు
5. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ కొనసాగింపు. 2014 నుంచి విద్యుత్ విషయంలో అనేక తప్పుల నిర్ధారణ.
6. శుక్రవారం విద్యుత్ శాఖపై సమీక్ష చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తదుపరి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై నిర్ణయం.
7. ఈనెల 9న అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం
8. రైతు బంధుకు సంబంధించి ఆర్థిక శాఖ నుంచి వివరాలు కోరిన కేబినెట్
9. మంత్రి వర్గ విస్తరణపై పార్టీ హైకమాండ్, సీఎం నిర్ణయం

# పోలీసుశాఖలో హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం



**కర్నూలు** పోలీసుల సంక్షేమమే ముఖ్యము అని అందరూ బాగా పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ అన్నారు.కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో 61 వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హోంగార్డులు శాంతిభద్రతల పరిరక్షణలో విధులు, సేవలు అందిస్తుండటం అభినందనీయమన్నారు. అందరిసహాయ సహకారాలతో ఒక టీమ్ వర్క్ గా పని చేస్తనే మంచి పేరు వస్తుందన్నారు. దేవరగట్టు బన్ని ఉత్సవం, పండగలు, ఆదోని, కర్నూలు వినాయచవితిలలో మంచిగా విధులు నిర్వహించారన్నారు.వచ్చే ఎన్నికల విధులలో అందరూ బాగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ గా నా పరిధిలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తానన్నారు. సమస్యలుంటే జిల్లా ఎస్పీ వాట్సప్ నెంబర్ కు పంపించాలన్నారు.అవినీతి, అక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాలన్నారు. క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసు ప్రతిష్టను పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. హోంగార్డ్ కమాండెంట్సదరన్ రీజియన్ యం.మహేష్ కుమార్ మాట్లాడుతూ 1963 సంవత్సరంలో ఆవిర్భవించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. ఇతర డిపార్ట్ మెంట్ లలో కూడా హోంగార్డులుమంచి విధులు నిర్వహిస్తున్నారన్నారు.

## ఆరు గ్యారెంటీల రేవంత్‌రెడ్డి

# అమలుపై తొలి సంతకం



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో ప్రమాణం చేస్తారు. ఈ కార్యక్రమం అయిన వెంటనే ప్రమాణ స్వీకార సభలో ముందుగా 6 గ్యారెంటీల అమలుపై తొలి సంతకంచేయనున్నారు. ఈ 6 గ్యారెంటీలు ఎప్పటి నుంచి అమలు కానున్నాయో సభా వేదికపై ఆయన ప్రకటించనున్నారు. కాగా ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బిజీ బిజీగా గడుపుతున్నారు. తన ప్రమాణస్వీకారకార్యక్రమానికి పలువురు ముఖ్య నేతలను ఆహ్వానిస్తున్నారు. అక్కడ పనులు పూర్తి చేసుకుని ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌కు వస్తారు.గురువారం మధ్యాహ్నం 1:4 గంటలకు ఎల్బీ స్టేడియంలో సీఎంరేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తారు. ఆ కార్యక్రమానికి హాజరుకావాలని ఏఐసీసీ నేతలకు, ఇతర రాష్ట్రాల నేతలకు రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్,ప్రియాంక, ఏఐసీసీ నేతలను ఆహ్వానించారు. అలాగే కర్ణాటక సీఎం సిద్ధిరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఆ రాష్ట్ర మంత్రులను కూడా ఆహ్వానించారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, ఛత్తీస్‌గఢ్మాజీ సీఎం భూపేష్ బఘెల్, మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహన్, గతంలో ఇంచార్జిలుగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, వీరప్పమొయిలీ, కుంతియా, వాయిలార్ రవి, మాణిక్కం ఠాగూర్, మరికొందరుముఖ్యులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన చిదంబరం, మీరాకుమారి, సుశీల్ కుమార్ షిండే, కురియన్, మరికొందరు నేతలను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.తెలంగాణ అమరుల కుటుంబాలను కూడా పిలిచారు.

కోదండరామ్, గాదె ఇన్నయ్య, హరగోపాల్, కంచ ఐలయ్యలతోపాటు మరికొందరు ఉద్యమ కారులు, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల అధినేతలనుఆహ్వానించారు. మాజీ సీఎం కేసీఆర్‌కు కూడా ఆహ్వానం పంపనున్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్, ఏపీ సీఎం జగన్ తోపాటు మాజీ సీఎం చంద్రబాబు, సినీ నటులను పిలిచారు. హైకోర్టు చీఫ్ జస్టిస్‌తో పాటువివిధ కుల సంఘాల నేతలు, మేధావులను రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.

# బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికంగా ఎదగాలి



**జగిత్యాల** బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజికంగా ఎదగాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. బుధవారం ఐడీవోసీ లో బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనమైన నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ఎదగాలని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు ఓటు వేసే విధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచామని తెలిపారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులను ఓటర్లు గా నమోదు చేసి ఉత్సాహంగా ఓటు వేశారని, పరిశీలకులు కూడా అభినందించారని తెలిపారు. ప్రజా స్వామ్యం లో ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం జరగాలని అన్నారు. సమాజంలో మెజారిటీ చెప్పిందే న్యాయమని అన్నారు. మహిళలు ఎక్కువ ప్రతీది గమనిస్తారు అని, గృహంలో కావలసినవి సమకూరుస్తారని, సూక్ష్మంగా ఆలోచన చేస్తారని అన్నారు. వ్యవస్థకు, వ్యక్తి స్వేచ్ఛ కోసం రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు.

రిజర్వేషన్ లు కల్పించిన వ్యక్తి అని అన్నారు.అంతకుముందు హాజరైన వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మి నారాయణ, డిఆర్డీవో నరేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఘనమైన శ్రద్ధాంజలి ఘటించారు.

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు అభినందనలు



**జగిత్యాల** శాసన సభ ఎన్నికలను సమర్ధవంతంగా, అధికారులకు,సిబ్బందికి సమయానుకూలంగా మార్గనిర్దేశనం చేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత లకు జిల్లా అధికారులు పూల మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**- కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**కోరుట్ల :** మనమందరము సమానమేనని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమందరం కొనసాగించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఆనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే నేడు ప్రతి ఒక్కరం ఓటు హక్కును కలిగి ఉన్నామని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటుతో ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడం జరుగుతుందని ఏ దేశంలో కూడా ఈ విధానం లేదన్నారు. పేదవారైనా పెద్దవారైనా తమ ఓట్లను వేసి సరియైన వ్యక్తిని ఎన్నుకోనే విధంగా రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే తాను ఎమ్మెల్యేను అయ్యానానని అన్నారు. మనకు కులాలు లేవని అందరము సమానమైన అని అందరం కలిసికట్టుగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుదామని పిలుపు నిచ్చారు.తాను ఒక్కడినే ఎమ్మెల్యేను కాదని నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేలను ఆయన అభిప్రాయాన్ని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం తాను కృషి చేస్తానని , యువత ఉపాధి కోసం, విద్యార్థుల విద్య కోసం, సామాన్యుల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని హామీ ఇచ్చారు .కొందరు కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఆనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని ఘనంగా సన్మానించారు. ఈ వర్ధంతి వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్,వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్,కౌన్సిలర్లు మోర్తాడు లక్ష్మీనారాయణ,బలిజ పద్మ –రాజారెడ్డి, బద్ది సుజాత మురళి, గంధం గంగాధర్, పేర్ల సత్యం, గుండోజి శ్రీనివాస్, జిందం లక్ష్మీనారాయణ, అన్వర్, సజ్జు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు ఉయ్యాల నరసయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు,బాబా,రహీం,రౌవుఫ్ఇమ్రాన్, టీవీ శేఖర్, మురళి,అంబేద్కర్ మాల, మాదిగ యువజన సంఘాల అధ్యక్షులు కంబ ఆనంద్, బలంతుల సురేష్, మున్సిపల్ అధికారులు, బి ఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు , వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**పత్తికొండ** రాష్ట్రంలోని మహిళలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, మహిళలకు పెన్షన్లను పంచాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు ఓ.సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పత్తికొండ పట్టణంలోని 5 వ సచివాలయం దగ్గర ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య నాయకురాలు సరోజ. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని వైయస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు పెన్షన్ 3000 రూపాయలు చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ పూర్తి కాలం ముగుస్తున్న 3000 రూపాయలు పెన్షన్ విధానం అమలు చేయలేదని ఆమె విమర్శించారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వృద్ధాప్య వితంతు ఒంటరి మహిళల పెన్షన్ను 6000 రూపాయలకు పెంచాలని అదేవిధంగా వికలాంగులకు ఏడువేల రూపాయలకు పెంచాలని, అదేవిధంగా ఒకే కుటుంబంలో వృద్ధులైన భార్యాభర్తలకు పెన్షన్ అందజేయాలని, మహిళలకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాటి ద్వారా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, నిరుపేద మహిళలకు చేయూతనిచ్చే విధంగా రుణాలనందించి మహిళల ఆర్థికంగా ఎదిగేలా చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీల మేనిఫెస్టోలో ఏడు వేలకు పెంచే విధంగా,50 సంవత్సరాలు నిండిన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వీరి ఆరోగ్య పరీక్షల కొరకు ప్రత్యేకమైన గుర్తింపు కార్డులను ప్రభుత్వం ఇవ్వాలని ఆమె అన్నారు. పెన్షన్లు పొందుతున్న మహిళలకు అందరికీ ఆర్టీసీ, రైళ్లలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించా లన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం కృషి చేయడం లేదన్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లినా దోపిడీ,అత్యాచారం, ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు, నిర్వీర్యం చేస్తున్నాయని వారు విమర్శించారు. మహిళా సమస్యల కోసం,ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నిరంతరం పోరాడుతుందని అన్నారు. వినతి పత్రాన్ని సచివాలయం కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగవేణి లక్ష్మీదేవి, లక్ష్మి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఎంపి, ఎమ్మెల్యేలపై కేసు కొట్టివేత

**విజయవాడ** ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలుశ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, బియ్యపు మధుసూధన్ రెడ్డి, వైసిపి నాయకులు విరూపాక్షి జయచంద్ర రెడ్డి పై నమోదైన కేసు ను ప్రజా ప్రతినిధల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. 2015 లో వారందరిపై విమానాశ్రయ అధికారులు పై దాడి చేశారని అక్రమ కేసు నమోదు అయింది. కేసును విచారించిన విజయవాడ లోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కేసును కొట్టేవేసిందని లాయర్లు మధుకర్ బాబు, సురేష్, కోటిరెడ్డి మీడియాతో వెల్లడించారు.

## శ్రీకాకుళం జిల్లాలో కారు ప్రమాదం' ఒకరు మృతి

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువ పెట్రోల్ బంక్ కు కూత వేటు దూరంలో బుధవారం మధ్యాహ్నం ఓ కారు అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకు పోయింది. ఈ ప్రమాదంలో సోంపేట మండలం గొల్లవూరు గ్రామానికి చెందిన మృత్యుంజయ (38) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందగా.. మందస మండలం సిద్దిగాం గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ సాయికుమార్ తీవ్ర గాయాలు పాల య్యాడు. కారు ముందు సీట్లో కూర్చున్న సురేంద్ర, చక్రి ఇద్దరు యువకులు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు వాహనంలో బారువ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బారువా ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తుఫాన్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే అనిల్ పర్యటన

**నెల్లూరు** గతంలో ఎన్నడూ లేనంతగా నెల్లూరు నగరం తుపాను ప్రభావానికి గురైంది. నగరంలోని ప్రధాన రోడ్లన్నీ నీట మునిగాయి. నగరం పరిధిలోకి వచ్చే కొన్ని లోతట్టు ప్రాంతాలు కూడా జలమయం అయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.ప్రజలంతా తమ బాధలు చెప్పుకోవడంతో వారిని ఓదార్చారు అనిల్. మోకాళ్ల లోతు నీళ్లలో తానే స్వయంగా నడిచి నగరంలో పర్యటించారు.భాదితులకు ప్రభుత్వ పరిహారం అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని అదికారులు ఆదుకోవాలని సూచించారు.

# స్థంభించిన రాకపోకలు.. ప్రయాణికులకు ఇక్కట్లు

**చిత్తూరు** ఉమ్మడి చిత్తూరులో తుఫాన్ ప్రభావం అధికంగా కనిపిస్తోంది.లోతత్తు ప్రాంతాలన్నీ జలయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మరోవైపు వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

దీంతో ప్రయాణికుల ఇక్కట్లు తప్పడంలేదు.సత్యవేడు వరదయ్య పాలెం మండలం గోవర్ధనపురం బ్రిడ్జి వద్ద వర్షపునీరు బ్రిడ్జి పై భాగం దాకా రావడంతో రాకపోకలు అంతరాయం కలిగింది. లారీతో దాటే ప్రయత్నం చేయగా లారీ మధ్యలో ఇరుక్కుపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు జేసీబీ సాయంతో వెలికితీశారు.

## ఓట్ల జాబితాపై ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**విశాఖపట్నం** అధికార పార్టీ దొంగ ఓట్ల చేర్పించేందుకు పన్నాగం పన్నుతోందని తెలుగుదేశం నేతలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.......మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. ఓటర్ల సవరణకు సంబంధించి మరో రెండు మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ...అంతా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.గతంలో ఓటరు జాబితాలోని ఆవకతవకలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ స్పందించి చర్యలు తీసుకుందని చెప్పారు. నియోజకవర్గంలోని 12 వేల ఓట్లు తొలగించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షలు దొంగ ఓట్లు ఉన్నాయని, పాయకరావుపేట నియోజకవర్గంలోని ఎమ్మెల్యే స్వగ్రామం బాపిరాజు కొత్తపల్లి గ్రామంలోని 12 మంది ఓటర్లను నర్సీపట్నం ఓటరు జాబితాలో చేర్పించారని ఆరోపించారు. ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపడానికి ఈ నెల తొమ్మిదో తేదీ వరకు గడువు ఉన్నందున, ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని చనిపోయిన ఓటర్లు, వలస వెళ్లిన ఓటర్లు, డబుల్ ఎంట్రీలు ఉంటే తక్షణమే తొలగించే విధంగా అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. దొంగ ఓట్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# పూర్తి స్థాయిలో స్వర్ణముఖీ నది

**శ్రీకాళహస్తి** తుపాను ప్రభావంతో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి నదికి పెద్ద ఎత్తున వరద నీరు చేరింది. పూర్తిస్థాయిలో నది ప్రవహిస్తుండడంతో ఆయల పరిసర ప్రాంతం సరికొత్త అందాలను సంతరించుకుంది. వర్షాకాలంలో మాత్రమే స్వర్ణముఖి ప్రవహిస్తుండడంతో.. భక్తులతోపాటు స్థానికులు పెద్ద ఎత్తున వంతెన వద్దకు చేరుకొని నది అందాలను తిలకిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు

## కుంగిన భూమి..

# అందోళనలో స్థానికులు

**తిరుపతి** తుఫాన్ ప్రభావం రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భయానక వాతావరణాన్ని సృష్టించింది. విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాగులే కాదు భూములు కూడా ప్రభానికి గురవుతున్నాయి. దీంతో కుంగిపోయి స్థానికులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.తిరుపతి శ్రీకృష్ణ నగర్ లో కుంగిన భూమి ఆందోళనకు గురి చేసింది.తిరుపతిలో నగరంపై తుఫాన్ తీవ్ర ప్రభావాన్ని చూపింది.ఎన్నడూ లేని విదంగా భారీగా వర్షాలు కురిశాయి.దీంతో ఉధృతంగా ప్రవహించిన వాగులు భూగర్భంలో తీవ్ర ప్రభావాన్ని చూపించాయి.దీంతో శ్రీకృష్ణానగర్ లో భూమి కుంగిపోయింది.దీనిపై స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అయితే గతంలో కూడా ఇదే ఏరియాలో ట్యాంకి వరలు అమాంతంగా పైకి రావడం కూడా జరిగింది. మరోసారి ఈ ప్రాంతంలో వర్షం పడడంతో భూమి కిందకి కుంగింది. స్థానికులు భయంతో వణికి పోతున్నారు

# లోకేష్ ఆరోపణలు నిరూపించాలి

**తిరుపతి** టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తనపై చేసిన ఆరోపణల్ని నిరూపించాలని సవాల్ చేశారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి. వార్డు మెంబర్‌గా కూడా గెలవని లోకేష్.. రెడ్ బుక్ రాస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. తాను 200 ఎకరాలు భూమిని కబ్జా చేశానని లోకేష్ అంటున్నారని.. ఎక్కడ ఉందో చెప్పి నిరూపించాలన్నారు. తనపై లేనిపోని విమర్శలు చేస్తే వంశమే ఉండదన్నారు. 200 ఎకరాలు భూమిని కబ్జా చేశానని లోకేష్ తనను విమర్శిస్తున్నారని.. ఆ 200 ఎకరాలు ఎక్కడ ఉందో చెప్పి.. నిరూపిస్తే ఆ భూమిని వాళ్లకే ఇచ్చేస్తానన్నారు.తాను కాంగ్రెస్ వాదినని.. ఇప్పటికీ దళితులు కాంగ్రెస్ పార్టీతోనే జీవనం సాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో ఒక్క సీటు గెలుచుకోలేకపోయిందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నోటాకు వచ్చిన ఓట్లు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీతో కలుస్తారు.

ఏపీలో టీడీపీతో కలుస్తారు.. ఏపీలో కూడా తెలంగాణ పరిస్థితి వస్తుందన్నారు.తెలంగాణ ఎన్నికల్లో కేవలం కేసీఆర్ కేటీఆర్ టార్గెట్‌గా రాజకీయం జరిగిందన్నారు. కొంతమందిని రెచ్చగొట్టి.. కాంగ్రెస్ గెలిచిందన్నారు. దీనివల్ల పరోక్షంగా చంద్రబాబుకు మేలు.. టీడీపీ నేతలు ఆనందం తప్ప ఏమీ జరగలేదన్నారు. అభివృద్ధిని అక్కడ అడ్డకుని కుతంత్రాలతో బీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్‌ని గెలిపించారన్నారు. ఇదంతా ఎల్లో మీడియా, చంద్రబాబు ప్లాన్.. రేవంత్ రెడ్డి ఇప్పటికీ టీడీపీనే అన్నారు.వరద ప్రాంతాలలో సహాయ చర్యలు జరుగుతున్నాయన్నారు నారాయణస్వామి. తిరుపతి కాళహస్తి, గూడూరు ప్రాంతాలలో నష్టం జరిగిందని.. వాళ్లకి సాయం అందిస్తామన్నారు. రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని.. పంట నష్టం జరిగి, వాళ్లకి అంచనా వేసి.. త్వరలో నష్ట పరిహారం ఇస్తామన్నారు. అందుకే రైతులను ఆదుకుంటామని.. 20 రోజుల్లో నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలో ఆర్థిక సమానత్వం, సామాజిక సమానత్వం జగన్ పాటిస్తున్నారన్నారు. అందుకే జగన్ అంటే తనకు అత్యంత గౌరవం.. పేదల పక్షపాతి జగన్ అన్నారు. విద్యా విధానం రాష్ట్రంలో చాలా బాగా అమలు అవుతుందని.. ప్రతి పేదవాడికి విద్యా వైద్యం అందుబాటులో ఉందన్నారు.

# రెండు బైకుల డీ ..ఒకరు మృతి

**నర్సాపురం** పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్లో రెండు మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటన లో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుని నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన పోల హేమంత్ (20)గుర్తించారు. తీవ్రంగా గాయపడిన వారిలో సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ తిరుమల రాజు ఉన్నారు వీరి ముగ్గురిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అధికారులు రాలేదు..

**అవనిగడ్డ** మిచాంగ్ తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలకు నీటు మునిగిన వరి పంట చేతికి రాకపోవడంతో రైతులు దిక్కుతోని స్థితిలో ఉన్నారు. నియోజకవర్గ కేంద్రమైన అవనిగడ్డలో మొలకెత్తిన వరి పొలాన్ని దమ్ము చేయిస్తున్నారు.కౌలుకు తీసుకుని ఆరు ఎకరాల్లో వరి సాగు చేయడం జరిగిందని, అకాల వర్షానికి పంట నీట మునిగి మొలకలు రావడంతో ఆర్థికంగా నష్టపోయానని వాపోతున్నారు. లక్ష రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టి, ఇప్పుడు మొలకెత్తిన వరి పంటను కోసేందుకు కుప్ప వేసేందుకు నూర్పుడి చేయించేందుకు వేలాది రూపాయలు ఖర్చు కావడంతో, భరించలేక దమ్ము చేయిస్తున్నారు.ప్రభుత్వం కూడా తమను ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. గత పది రోజుల క్రితం మూడు ఎకరాల్లో ఓరి నూర్చిన ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసారు. అధికారులు కూడా నీట మునిగిన తమ పంట పొలాలను పరిశీలించేందుకు రాలేదని ఆరోపించారు. చేతికి అంది వచ్చిన పంట నష్టపోవడంతో దాదాపు రూ. 1.30 లక్షలు వరకు నష్టపోయామని చెబుతున్నారు. నీట మునిగిన వరి పైరును దమ్ము చేయించి మినుము పంట వేసుకోడం మినహా గత్యంతరం లేదని చెప్తున్నారు.

# తుఫాన్ బాధితులను ఆదుకోవాలి

**కాకినాడ** మిచౌంగ్ తుఫాస్ కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకుని వారికి తక్షణ సాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ పి.ఎ.సి. సభ్యుడు పంతం నానాజీ డిమాండ్ చేసారు. కాకినాడ రూరల్ మండలం వాకల పూడి గ్రామం ఫిషర్మెన్ కాలనీలో తుఫాన్ కారణంగా ముంపు బారిన పడ్డ బాధితులను జనసేన పార్టీ పి.ఎ.సి. సభ్యుడు పంతం నానాజీ పరామర్శించారు. జనసేన పార్టీ నాయకులు గంట ప్రసా ద్, గేదల చిన్నారావు దగ్గరుండి ముంపు ప్రాంతాన్ని జనసేన పార్టీ పిఎసి సభ్యుడు పంతం నానాజీకి చూపించారు. నీట మునిగిన ప్రాంతాన్ని సందర్శించి స్థానికులకు పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణం బాధితులను ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమం లో తాటికాయల వీరబాబు,శిరంగు శ్రీనివాస్, సోదే ముసలయ్య , పుల్ల శ్రీరాములు, జీని శ్రీనివాస్, నందిక లోవబాబు, నాయుడు మున్నా, వల్లూరి రాజా, మణికంఠ, శాండి, చిన్నా తదితరులు పాల్గోన్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**పిఠాపురం** మిచౌంగ్ తుఫాన్ ద్వారా పిఠాపురం నియోజకవర్గంలో రైతులకు చేతికందాల్సిన పంటంతా మునిగిపోయి,నాశనమైపోయిందని,నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు ముప్పైవేల రూపాయలు పంట నష్టాన్ని ప్రభుత్వం వెంటనే అందించి ఆదుకోవాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్.ఎన్.వర్మ విజ్ఞప్తి చేశారు.పిఠాపురం మండలం వెల్దుర్తి,దొంతమూరు,నరసింగపురం,రాపర్తి,రాయవరం తదితర గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటించి,మిచౌంగ్ తుఫాను ద్వారా నష్టపోయిన పంట పొలాలను మాజీ ఎమ్మెల్యే వర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడి,వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడారు..

# మరో విడత స్పెక్ట్రమ్ వేలం.. ఫిబ్రవరిలో ముహూర్తం

**న్యూఢిల్లీ :** వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందే తదుపరి స్పెక్ట్రమ్ వేలం పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ వేలం ఉంటుందని టెలికాం శాఖ (డాట్) వర్గాల సమాచారం. 2021 సెప్టెంబరు నాటి నిర్ణయం ప్రకారం ప్రభుత్వం ఏటా స్పెక్ట్రమ్ వేలం నిర్వహించాలి. అయితే వివిధ కారణాలతో గత ఏడాది ఆగస్టు తర్వాత ప్రభుత్వం స్పెక్ట్రమ్ వేలం నిర్వహించలేదు. వచ్చే ఫిబ్రవరిలో ఈ వేలం నిర్వహించడం ద్వారా ఎన్నికలకు ముందే ఖజానాకు కొంత నిధులు సమకూర్చుకోవాలని యోచిస్తున్నట్టు సమాచారం.అదే ధర: ఈసారి కూడా తక్కువ బ్యాండ్‌విడ్త్ ఉండే 600-2300 మెగాహెట్జ్, మిడ్ (3300 ఎంహెచ్‌జడ్), 26 గిగాహెర్జ్ (జీహెచ్‌జడ్) స్పెక్ట్రమ్‌నే ప్రభుత్వం వేలానికి పెడుతోంది. కంపెనీలను ఆకర్షించేందుకు వీలుగా బ్యాండ్‌ల స్పెక్ట్రమ్‌కు 2022లో నిర్ణయించిన ధరనే ట్రాయ్ ఖరారు చేసింది. అయితే 37 జీహెచ్‌జడ్ స్పెక్ట్రమ్ ధరను ట్రాయ్ ఇంకా నిర్ణయించాల్సి ఉంది.కంపెనీల అనాసక్తి: రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ కంపెనీలు గత ఏడాది నిర్వహించిన వేలంలో 5జీ సేవలకు అవసరమైన 1800 ఎంహెచ్‌జడ్, 2100 ఎంహెచ్‌జడ్ స్పెక్ట్రమ్‌ను పెద్దఎత్తున కొనుగోలు చేశాయి. దీంతో ఈ రెండు కంపెనీలు ఈసారి పెద్దగా స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొనక పోవచ్చని అంచనా. ఎయిర్‌టెల్ ఎండీ, సీఈఓ గోపాల్ విఠల్ ఇప్పటికే ఈ విషయాన్ని సూచనప్రాయంగా వెల్లడించారు. పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో ఉన్న వొడాఫోన్ ఐడియా ఈసారి కూడా స్పెక్ట్రమ్ వేలానికి దూరంగానే ఉంటుందని భావిస్తున్నారు. ప్రభుత్వ రంగంలోని బీఎ?సఎన్ఎల్‌కు ప్రభుత్వం 5జీ స్పెక్ట్రమ్‌ను నామినేషన్ పద్దతిలో కేటాయించనుంది. కాబట్టి ఈ సంస్థ కూడా ఫిబ్రవరిలో జరిగే స్పెక్ట్రమ్ వేలంలో పాల్గొనే అవకాశం లేదు.తగ్గనున్న ఆదాయం: కంపెనీల నుంచి పెద్దవగా ఆసక్తి లేకపోవడంతో ఈసారి జరిగే స్పెక్ట్రమ్ వేలం నుంచి ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం సమకూరే అవకాశం కనిపించడం లేదు. గత వేలంలో కంపెనీలు అంతంత మాత్రంగానే పాల్గొన్నా స్పెక్ట్రమ్ వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.1,50,173 కోట్లు సమకూరాయి. 2021లో నిర్వహించిన 4జీ స్పెక్ట్రమ్ వేలంతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు. కంపెనీల నుంచి పెద్దగా ఆసక్తి లేకపోవడంతో ఈసారి 2022లో సమకూరిన మొత్తం కూడా సమకూరక పోవచ్చని భావిస్తున్నారు.

## నూతన వైఎస్ఆర్సిపి కార్యాలయానికి భూమి పూజ చేసిన జడ్పిటిసి చైర్మన్ గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి...



**నంద్యాల** స్థానిక నంద్యాల పట్టణంలో ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా నూతన వైఎస్సార్సీపీ కార్యాలయానికి భూమి పూజ చేసిన నంద్యాల జడ్పిటిసి గోపవరం గోకుల్ కృష్ణ రెడ్డి( పాణ్యం నియోజకవర్గం వైయస్సార్సీపి పరిశీలకులు) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి త్వరలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నిర్మించబోతున్నామని ఈ కార్యాలయంలో నంద్యాల పట్టణ మరియు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఈ కార్యాలయంలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో కోటి మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం

**- మట్టి శివలింగాల తయారీ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ దంపతులు, జ్యోతుల నవీన్ దంపతులు**

**జగ్గంపేట :** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ, నిర్ణయించ తలపెట్టారు. డిసెంబర్ 6వ తేదీ బుధవారం వేదపండితుల ముహూర్తం ప్రకారం 8:30 మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం జ్యోతుల నెహ్రూ శ్రీమతి మణి దంపతులు, జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మట్టి శివలింగాల తయారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడు తూ మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహిస్తు న్నామని ఈ మట్టి శివలింగాల తయారీలో యావన్మంది భక్తులు ప్రతిరోజు పాల్గొని కోటి మట్టి శివలింగాల తయారీలో భాగస్వాములై ఆ పరమశివుడి కృపకు పాత్రులు అవుతారని ఈ దైవ కార్యక్రమానికి మట్టి శివలింగాల తయారీకి మీ అందరి సహాయ సహకారాలు కావాలని జ్యోతుల నెహ్రూ కోరారు.

# ఇంద్రకీలాద్రిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం జగన్





**విజయవాడ** సీఎం జగన్ 216 కోట్లతో కనక దుర్గగుడి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయానికి విచ్చేసిన సీఎం జగన్కు మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో కోలాటాల నడుమ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోంమంత్రి తానేటి వనిత, మేయర్ భాగ్యలక్ష్మి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, చైర్మన్ కర్నాట రాంబాబు ఘన స్వాగతం పలికారు. ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అభివృద్ధి కార్యక్ర మాలలో భాగంగా.. శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణానికి 5.60 కోట్లు, ఇంద్రకీలాద్రిపై కొండ రక్షణ చర్యల పనుల నిమిత్తం 4.25 కోట్లు, ఎల్టీ ప్యానల్ బోర్డులు, ఎనర్జీ వాటర్ మేనేజ్మెంట్, స్కాడా ఏర్పాటు నిమిత్తం 3.25 కోట్లు, 2016 పుష్కరాల సమయంలో కూల్చివేసిన ఆలయాల పునర్నిర్మాణం కు 3.87 కోట్లు, మెగా సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు రూ. 5.66 కోట్లు, కొండ దిగువున బొడ్డు నిర్మా ణం రూ. 0.23 లక్షలు, కొండ దిగువున తొలిమెట్టు వద్ద ఆంజనేయ స్వామి, వినాయక స్వామి వార్ల ఆలయ నిర్మాణం కోసం రూ. 0.265 కోట్లు, అమ్మవారి అన్న



ప్రసాదభవననిర్మాణానికిరూ.30 కోట్లతో శంకుస్థాపన చేశారు.

# పోయిన బంగారు అప్పగింత

**- హర్షం వ్యక్తం చేసిన భక్తులు**

**తిరుపతి** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వేలాది మంది భక్తులు ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి వస్తారు. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనం చేసుకుని భక్తులు వెళ్లేంతవరకు విజిలెన్స్ సిబ్బంది భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తమ విధులను నిర్వర్తిస్తూ ఉంటారు. ఈ క్రమంలో తిరుచానూరుకు చెందిన నవ వధూవరులు గురువారం శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనానికి వచ్చారు. అమ్మవారి దర్శనం చేసుకుని తిరిగి వెళ్లే సమయానికి పెళ్ళికొడుకు కు చెందిన రెండున్నర సవర బంగారపు బ్రాస్లెట్ కనిపించకపోవడంతో కంగారుకు లోనయి విజిలెన్స్ వారికి ఫిర్యాదు చేశారు.విజిలెన్స్ సిబ్బంది ఫిర్యాదును స్వీకరించి ఇదివరకే వారికి హుండీ వద్ద దొరికిన బ్రాస్లెట్ను వారికి చెందినదా కాదా అని తగిన ఆధారాలు తీసుకొని రమ్మని విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ కోరారు. తగిన ఆధారాలు వారు తీసుకొని రావడంతో అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ సైలేంద్రబాబు సూచనల మేరకు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ వారి బంగారాన్ని తిరిగి అప్పగించారు. అంతా అమ్మవారి దయ వల్లనే మా బంగారు మాకు దొరికిందని



అలాగే విజిలెన్స్ సిబ్బంది వెంటనే స్పందించిన తీరుకు హర్షం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా పంపిణీ

**నంద్యాల** నంద్యాల పట్టణంలో మున్సిపాలిటీలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన బసవయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయలు అనారోగ్యంతో చనిపోయిన తులసిరాం కుటుంబానికి రెండు లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షుల తోట మద్దులు,జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి, నాయకులు రామకృష్ణ, నాగేశ్వరరావు, తెలిపారు. ముందుగా చనిపోయిన కుటుంబాలకు మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, కమిషనర్ రవిచంద్ర రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, వైస్ చైర్మన్ ల చేతుల మీదుగా చనిపోయిన కార్మికుల కుటుంబాలకు చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అండగా ఉండాలని వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి మరణించిన కుటుంబానికి ఎక్స్గ్రేషియాను



ప్రకటించాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నీ సిఐటియు బృందం తో కలిసి యూని యన్ నాయకులు కోరగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కౌన్సిల్లో ఆమోదం పొంది కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ఇచ్చినటువంటి ఎక్స్గ్రేషియాను చెక్ రూపంలో పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కుటుంబానికి అన్ని విధాలుగా వర్తించే బెనిఫిట్స్ సౌకర్యాలను ఇస్తామని ఆ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు వైసిపి ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు.

# తుఫాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే మరో 18 రైళ్లను రద్దు

**విజయవాడ :** మిగ్‌జాం తుఫాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే మరో 18 రైళ్లను రద్దు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికేపెద్ద ఎత్తున రైళ్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రయాణికులు సహకరించాలని కోరింది. ఈ నెల 8న నడవాల్సిన న్యూ తిన్‌సుకియా బెంగళూరు (22502), న్యూ జాల్పాయ్‌గురి చెన్నై సెంట్రల్ (22612), న్యూ తిన్‌సుకియా-కేఎస్‌ఆర్ బెంగళూరు సిటీ (22502) రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొంది. 09న నడవాల్సిన అగర్తలా-ఎస్ఎంవీటీ (12504) రైళ్లతో నడవాల్సిన చెన్నైసెంట్రల్ -తిరుపతి (16203), తిరుపతి చెన్నై సెంట్రల్ (16204), చెన్నై సెంట్రల్-శ్రీమాత వైష్ణోదేవి కత్రా (16031) రద్దు చేసింది.చెన్నై సెంట్రల్-విజయవాడ (20677), విజయవాడ చెన్నై సెంట్రల్ (20678), చెన్నైసెంట్రల్ విజయవాడ (20678), చెన్నై సెంట్రల్-తిరుపతి (16057), తిరుపతి చెన్నై సెంట్రల్ (16058), తిరుపతి-చెన్నై సెంట్రల్ (16057),తిరుపతి చెన్నై సెంట్రల్ (16058), చెన్నై సెంట్రల్ తిరుపతి (16053), తిరుపతి చెన్నై సెంట్రల్ (16054), చెన్నై సెంట్రల్ -విజయవాడ (12077), విజయవాడ చెన్నైసెంట్రల్ (12078), చెన్నై సెంట్రల్-హైదరాబాద్ (12603), చెంగల్‌పట్టు -కాచిగూడ (17651) రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వేశాఖ వివరించింది.

# సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఆటోలు అందజేత...



**తిరుపతి :** మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించి వారికి సుస్థిరమైన జీవనోపాధి ఏర్పాటు చేయడమే మన ప్రభుత్వ లక్ష్యమని డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏడి జ్యోతి స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ చీఫ్ సెక్రటరీ, సెర్ఫ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి టిటిడిసి గొల్లపూడి విజయవాడ నుండి వర్చువల్ గా మహిళా శక్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుగుణంగా తిరుపతి కలెక్టరేట్లో డి.అర్. ఓ పెంచల్ కిషోర్ చేతుల మీదుగా ఉన్నతి పదకం క్రింద దాదాపుగా 15మంది ఎస్.సి ఎస్.టి మహిళలకు ఆటో రిక్షాలు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏడి జ్యోతి మాట్లాడుతూ తిరుపతి జిల్లా నుండి ఎన్నికైన ఎస్సీ ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాల కింద ఆటోలను అందజేయడం జరిగిందని అన్నారు.పంపిణీ చేసిన ఆటో విలువ దాదాపుగా 350000 వరకు ఉంటుందని తెలిపారు. త్వరలో మరిన్ని ఆటోలు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ప్రభావతి డి ఆర్ డి ఏ సిబ్బంది ఏ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కలెక్టరేట్లో కదం దొక్కిన ఆశాలు

**- అడ్డువచ్చిన పోలీసులు తిరగబడిన ఆశలు ఏఐటియుసి నాయకులు**



**నంద్యాల** జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నాలో ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .సుంకయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటుతూ ఉన్న ఆశ వర్కర్ల సమస్యలు ఇంతవరకు పరిష్కరించలేదు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తానన్నాడు ఇంతవరకు దాని ఊసే లేదు కరోనా తర్వాత ప్రతి ఒక్క ఆశ వర్కర్ కు 16 వేల రూపాయలు జీతం ఇస్తానని చెప్పి ఇంతవరకు మాట మెదపలేదని అలాగే కరోనాలో చనిపోయిన ఆశ వర్కర్లకు 50 లక్షల ఇన్సూరెన్స్ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తానని ఇంతవరకు ఏమీ చేయలేదని సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం 26 వేల రూపాయలు కనీసవేదం ఏర్పాటు చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పలు డిమాండ్లతో ధర్నా నిర్వహించడం జరిగింది .దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించిన అధికారులు రాకపోవడంతో పోలీసులకు ఏఐటియుసి నాయకులకు ఆశ వర్కర్లకు మధ్య తోపులాట జరిగినది .అయినా కూడా అధికారులు రాకపోతే నాయకులతో పాటు వర్కర్లందరూ దాదాపు గంటసేపు రోడ్డుపై బైఠాయించిన తర్వాత పోలీసు వారు వచ్చి రోడ్డుపై ధర్నా ఆపాలని అధికారులను పిలిపిస్తామని హామీ ఇచ్చిన తర్వాత డిఆర్ఓ గారికి పిలిపించి ఆశ వర్కర్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది .దీన్ని డిఎంహెచ్వోకు బదిలీ చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బాస్ నంద్యాల పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు బనగానపల్లె మండల కార్యదర్శి కుల్లాయి స్వామి ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు వేదవతి ,వెంకటేశ్వరమ్మ ,చిట్టెమ్మ, రామాంజనమ్మ ,సుధా రాణి, చంద్రకళ ,హుస్సేన్ బి ,మేరమ్మ, ఆదిలక్ష్మి ,సుశీలమ్మ తదితర వందల మంది ఆశ వర్కర్లు హాజరు కావడం జరిగినది.

## తాతతో చేపలవేటకు వెళ్లి బాలుడు మృతి

**- మృతదేహం లభ్యం**





**తిరుపతి :** తిరుపతి నగరం, జీవకోనలోని సంతోషమ్మ నగర్ కు చెందిన ఆనంద్, చిట్టిల కుమారుడు పదేళ్ల నిఖిల్ 6వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం తన తాతతో కలిసి మంగళంలోని రిక్షా కాలనీ వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో పడిన నిఖిల్ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు రెండు రోజులుగా గాలింపు కొనసాగించారు.ఘటనా స్థలానికి సుమారు 100 మీటర్ల దూరంలో ముళ్లపొదల్లో చిక్కుకుని ఉండడాన్ని గమనించారు. మృతదేహాన్ని బయటకు తీసి పోస్ట్ మార్టం కోసం ఎస్వీ మెడికల్ కాలేజీ కు తరలించారు. ఈ ఘటన తిరుపతిలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## కేసీఆర్‌పై ఏసీబీకి పిర్యాదు

**హైదరాబాద్ :** కాళేశ్వరం అవినీతిపై ఏసీబీకి ఫిర్యాదు అందింది. న్యాయవాది రాపోలు భాస్కర్ పిర్యాదు చేసారు. మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు,కవిత, మెఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేయాలని పిర్యాదులో పేర్కొన్నారు. ఫేక్ ఎస్టిమేషన్ల ద్వారా వేలాదికోట్లు దోపీడీ జరిగింది. తాగు, సాగునీటి ప్రాజెక్టు పేరిట ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారని భాస్కర్ పేర్కొన్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరపాలని కోరారు.

## నడిరోడ్డు మీద కొట్టుకున్న విద్యార్థులు

**శ్రీకాకుళం** శ్రీకాకుళం జిల్లా అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థులు వీధి రౌడీల్లా కొట్లాటకు దిగారు..ఇంజనీరింగ్ విద్యార్థులు,న్యాయ శాస్త్ర విద్యార్థుల మధ్య ఘర్షణ కొట్లాటకు దారితీసింది..ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి పుట్టిన రోజు వేడుకలు యూనివర్సిటీ హాస్టల్ లో నిర్వహించారు..ఈ వేడుకల్లో బాణాసంచా కాల్చడంతో న్యాయ శాస్త్ర విద్యార్థులు ప్రశ్నించారు..దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది..చిలికి చిలికి గాలివానలా మారి కొట్లాట కు దారితీసింది..ఈ కొట్లాటలో 27 మంది విద్యార్థులు గాయపడ్డారు.. ఈ ఘటనపై విసి విచారణ జరుపుతున్నారు...

## కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు ఆందోళన

**కోనసీమ :** అంబెడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కుళ్ళిన వరి కంకులతో రైతులు ఆందోళనకు దిగారు. తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వరి రైతులు ఆందోళన చేసారు. తుఫాను కారణంగా కోత కోసిన, కోత దశకు వచ్చిన చేలు మూర్తిగా నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. కుళ్ళిన వరి కంకులతో అయినాపురం మండల రైతులు అందోళనకుదిగారు. తక్షణమే నష్టపోయిన పంటలకు ఇన్సూరెన్స్ వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల ఆత్మహత్యలే అంటూ హెచ్చరించారు.

## విద్యార్థుల ముఖ కవళికల ద్వారా హాజరు విధానాన్ని పక్కాగా అమలు చేయాలి



**నాగర్ కర్నూల్** పాఠ్యపుస్తకానికి, వర్క్ బుక్కు, పీరియడ్ ప్లాన్ కు అనుసంధానంగా బోధనా ప్రక్రియలు కొనసాగించాలి,ఉపాధ్యాయులందరు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్జిల్లా డీఈవో డాక్టర్ గోవిందరాజులు అన్నారు.శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రాథమిక పాఠశాలల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆయనపర్యవేక్షించారు.శుక్రవారం నుంచి ప్రారంభమైన సమావేశాలు మంగళవారం వరకు జరుగుతాయని తెలిపారు.ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరూ తరగతి గదిలో అనుసరించవలసిన బోధనాపద్ధతులను, బోధనోపకరణాలను తయారు చేసుకుని ప్రదర్శనగా ఉంచాలన్నారు.పాఠ్యపుస్తకానికి, వర్క్ బుక్,కు పీరియడ్ ప్లాన్ కు తరగతి గదిలో ఉపాధ్యాయులు తమ బోధనా విధానాలను కొనసాగించాలన్నారు.నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సమావేశాలు ఉపయోగపడతాయన్నారు.ఉపాధ్యాయులకు సమయపాలన ఎంతో ముఖ్యమన్నారు.వృత్తి నైపుణ్యాన్నిపెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ప్రభుత్వపాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా బాధ్యతగా, అంకిత భావంతో పనిచేయాలని, విద్యార్థులు పాఠ్యాంశాలు ప్రణాళికా బద్ధంగా బోధించాలని, అందుకు అవసరమైన టీఎల్ఎం, లెసెన్‌ప్లాన్ లు, వార్షికప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతి తరగతి గదిలో సమర్థవంతంగా అమలుపరచాలన్నారు.ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల మాసపు వారిగా నిర్వహించే పరీక్షలఆధారంగా వచ్చే మార్కుల జాబితాను జిల్లా విద్యాశాఖకు పంపించాలన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ముఖ కవళికల వ్యవస్థ ద్వారా హాజరు విధానాన్ని అమలు చేయాలని,ఏకోపాధ్యాయ పాఠశాల అయినప్పటికీ కూడా, సిఆర్పి ల ద్వారా తప్పనిసరిగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం ద్వారా ప్రతిరోజు హాజరు విధానాన్ని పక్కాగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు.ఫేషియల్రికగ్నేషన్ సిస్టం ద్వారా రోజువారీ విద్యార్థుల హాజరు వివరాలను ఆన్లైన్ చేయాలన్నారు.పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి ఉపాధ్యాయులపై ఉందన్నారు.జిల్లా సైన్స్‌అధికారి కృష్ణారెడ్డి,మండల విద్యాధికారి వాసు నాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసూణ, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం పర్యటన

**గూడూరు** ఉమ్మడి నెల్లూరు జిల్లా వాకాడు లో రేపు సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. మిచౌనీగ్ తుఫాను వరద ప్రాంతాలను ఏరియల్ సర్వే తో సీఎం పరిశీలించనున్నారు. సీఎం పర్యటన కోసం అధికారులు ఏర్పాట్లును ముమ్మరం చేశారు. సీఎం పర్యటన సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ,ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి లు సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యానగర్ లోని ఎన్బీకేఆర్ కళాశాలలో హెలిప్యాడ్ ను పరిశీలించారు. తొలుత ఎన్బీకేఆర్ కళాశాలకు చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గం గుండా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. స్వర్ణముఖి బ్యారేజ్ ను మరియు బాలిరెడ్డి పాలెం వద్ద స్వర్ణముఖి కి ఏర్పడ్డ గండిని పరిశీలించి అనంతరం వరద బాధితులతో ముఖాముఖి మాట్లాడనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణ భగత్ సింగ్ మన నారాయణ రావు పవార్

**- నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు - నేడు ఆయన వర్ధంతి.**

నారాయణ రావు పవార్ ఈయనే తెలంగాణ భగత్ సింగ్. రజాకార్ల ఆగడాలను అరికట్టాలంటే..నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు. నారాయణ రావు పవార్ 1926, అక్టోబరు3న వరంగల్లులో జన్మించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయాడు..ఈయన తండ్రి పండరీనాథ్ బీదర్ జిల్లా నుంచి వరంగల్ కు వలస వచ్చాడు. పవార్ ప్రాథమిక చదువంతా వరంగల్ లోనే జరిగింది. ఎనిమిదో తరగతిలో ఉండగానే ఆర్య సమాజానికి దగ్గరయ్యాడు. పండిత్ రుద్రదేవ్, పండింత్ నరేంద్రజీలను తన గురువులుగా ప్రకటించుకున్నాడు.1944 లో ఇంటర్ పాసై లా కోర్సు చేయాలని అందులో చేరిన ఆర్థిక పరిస్థితుల కారణంగా దాన్ని కొనసాగించలేదు. రేషన్ డిపార్ట్ మెంటులో ఎన్యుమరేటర్ గా చేరి కొంత ఆర్థికంగా నిలదొక్కుకొని లా కోర్సు చేయడానికి హైదరాబాద్ వెళ్లాడు. ఇతను ఎనిమిదవ తరగతిలో వుండగానే ఆర్య సమాజంతో సంబంధాలుండేవి. ఆర్య సమాజానికి చెందిన పండిత రుద్రదేవ్, పండిత నరేంద్రదేవ్ లు ఈయనకి గురువులు. వారితో కలసి అప్పట్లో మత మార్పిడులను అడ్డుకునేవారు. రాత్రి పూట హరిజన బస్తీలలో బడులు నడిపి వారి పిల్లలకు విద్య గరిపే వారు. నారాయణ రావు హైదరాబాదుకు వచ్చింతర్వాత కొంత మంది యువకులను చేరదీసి "యువ క్రాంతి దళ్" ఏర్పాటు చేశారు. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుగా వుండి కొంత ఆర్థిక సహాయం కూడా చేసేవారు. ఆ విధంగా ఆర్య సమాజ కార్యక్రమాలలో పాల్గొంటూ న్యాయవాద విద్యను కొనసాగించాడు. 1946 లో ఒకసారి దారుస్సలాం మైదానంలో మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగాన్ని విన్నాడు. రెచ్చగొట్టే అతని మాటలు జీర్ణించుకోలేక పోయాడు. ఏదైనా సాహసం చేయాలని అపుడే నారాయణరావు మిత్ర బృందం నిర్ణయించుకున్నది . . కాని ఏది? అనే స్పష్టత లేదు. "లా" కోర్సులో భాగంగా ప్రతి రోజు హైకోర్టులో జరిగే వకాలత్ కోర్సులకు వెళ్లేవాడు. ఒకనాడు వకాలత్ కోర్సుకు వెళు తుండగా నారాయణ రావు మిత్రుడు వకాలత్ క్లాసులు ఎలా వుంటాయో చూడాలని వెంట వచ్చాడు. ఆలా వారు వెళు తుండగా నయాపూల్ వంతెన వద్ద పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేశారు. ప్రతి రోజు నిజాము నవాబు దారుల్ షిఫాలోని తన తల్లి సమాధిని దర్శించుకోడానికి వెళ్లివస్తుంటాడు. ఆ సమయాలలో పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేస్తారు. నిలబడి వున్న నారాయణ రావు మిత్రబృందం కారులో వెళుతున్న నిజామును చూశారు. అప్పుడు మిత్రబృందంలోని ఒకడు అనాలోచితంగా, హఠాత్తుగా తన మిత్రులతో నిజామును చంపేస్తె అని అన్నాడు. ఆతరువాత ఆసంగతి గురించి ఎవరు మాట్లాడు కోలేదు. కొన్ని రోజుల తర్వాత మిత్రుడు బాలకిషన్ ఆ రోజు అనుకున్నట్లు నిజామును చంపాలని నిర్ణయించుకున్నట్లు నారాయణ రావుకు చెప్పాడు. అందరు సరేననుకొని ప్రణాళికను రూపొందించుకున్నారు. వీరందరూ సుభాష్ చంద్ర బోస్ ఉపన్యాసాలను శ్రద్ధగా చదివేవారు. అందులో అతని నినాదం మీరు మీ రక్తాన్నివ్వండి..నేను మీకు స్వాతంత్రం ఇస్తాను..అన్న మాటలు వీరందరినీ ఉద్రూతలూగించింది. దాంతో మిత్రులందరు, బాంబులేసి నైజామును చంపాలని, ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలని నిర్ణయించుకున్నారు.నారాయణ రావు, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గమధ్యంలో షోలా పూర్ వద్ద లక్ష్మణ రావు బాపూజీ వీరికి కనబడ్డాడు. అప్పటికే లక్ష్మణ రావు ప్రముఖ క్రిమిల్ లాయరు. బాంబు లెందుకని లక్ష్మణ రావు అడుగగా రజాకార్లను చంపడానికని అబద్ధం చెప్పారు. దాంతో అతను నిజామునె ఎందుకు చంప కూడదు? అని సూటిగా అన్నాడు. దాంతో వీరు అసలు సంగతి చెప్పేసారు. దాంతో లక్ష్మణ రావు వీరికి ఆరు వందల రూపాయలిచ్చి జాగ్రత్తలు చెప్పి పంపాడు. బొంబాయిలో రెండు బాంబులు కొని తిరుగు ప్రయాణంలో లక్ష్మణ రావును షోలాపూర్లో కలిసి రెండు రివ్వాల్లను అడిగి తీసుకున్నారు. బాంబులు విఫలమైతె రివాల్వర్ తో పని కానిచ్చాలని వీరి పథకం. చివరకు మూడు విషం సీసాలను కూడా అడిగి తీసుకున్నారు. మొదటి రెండు పథకాలు విఫలమైతే మూడో మార్గంగా విషం తీసుకుని చావాలని వీరి పథకం.హైదరాబాద్ వచ్చి వివరంగా ఒక ప్రతిజ్ఞా పత్రాన్ని తయారు చేశారు. వీరు నిజాంను ఎందుకు చంపాలను కున్నది? దాని సారాంశం ఒక పత్రంలో రాసి, ఆరాసిన నకలును నారాయణ స్వామి వద్ద వుంచారు. పథకం అమలు చేసిన రోజు నారాయణ స్వామి బెజవాడ వెళ్లి ఆనకలు పత్రాన్ని, ముగ్గురు మిత్రులు కలిసి తీసుకున్న ఫోటోను, పత్రికల వారికి, రేడియో వారికి అంద జేయాలని ముందె నిర్ణయించు కున్నారు. ప్రతిజ్ఞా పత్రంపై ముగ్గురు మిత్రులు..అనగా నారాయణ రావు పవార్ జగదీష్, గండయ్య తమ రక్తంతో సంతకం చేశారు. డిసెంబరు నెల నాల్గవ తారీఖు 1947 సాయంకాలం నాలుగు గంటల సమయం.. కింగ్ కోటి రోడ్డు, నిజాం నివాసంముందు. రోడ్డు పై ముగ్గురు మిత్రులు దూర దూరంగా అక్కడక్కడా నిలబడాలి, మొదటి వ్యక్తి విఫలమైతే రెండో వాడు పని కానిచ్చాలి, అక్కడా తప్పితే మూడో వాడు పథకాన్ని అమలు కానివ్వాలి. ఇది వారి పథకం. కింగ్ కోఠి రోడ్డులో ప్రతి చౌరస్తా వద్ద ఒక పోలీసు మరొక జవాను ఉన్నారు. కానిస్టేబుల్ ట్రాఫిక్ ను నియంత్రిస్తే జవాను ఆచుట్టు పక్కల తిరుగుతున్న జనాలపై నిఘా పెడుతున్నాడు. నారాయణ రావు గల్లీలోంచి రోడ్డు పైకి వచ్చి తన సైకిల్ను గోడకు ఆనించాడు. ఇది జవాను గమనించాడు. అప్పటికే నిజాము కారు రెండో కానిస్టేబులు వద్దకు వచ్చింది. ఇంతలో నారాయణరావు సంచిలో నుండి బాంబును బయటి తీసి దాని 'పిన్' లాగి నిజాం వస్తున్న కారు పైకి విసిరాడు. అది పెద్ద శబ్దంతో పేలి పోయింది. అది పడ్డ ప్రదేశంలో పెద్ద గొయ్యి ఏర్పడింది. ముగ్గురు సాధారణ పౌరులు తీవ్ర గాయ పడగా ఒక చిన్న పిల్ల అక్కిడికక్కడే మరణించింది. కారు మాత్రం తప్పించు కుంది. నారాయణ రావు జేబులో చేయి పెట్టి రివాల్వర్ తీసే లోపె జవాను వచ్చి అతని చెయ్యి పట్టుకున్నాడు. అతను విషం మింగే అవకాశం కూడా లేదు. బాంబు శబ్దం విన్న మిగతా ఇద్దరు పథకం సఫలం అయిందని అక్కడి నుండి తప్పుకున్నారు. లేక పోతే నిజాముకు ఇదే ఆఖరి రోజు అయ్యేది.నారాయణ రావును పోలీసులు చుట్టుపక్కల వున్న ప్రజలు విచక్షణా రహితంగా కొట్టారు. ఒకడు రాయితో మూతి మీద కొట్టగా పళ్ళ రాలి పోయాయి. బాంబు పేలిన ప్రాంతంలో ఒక డాక్టర్ ఇల్లు ఉంది. నిజాం కారు డ్రవర్ తెలివిగా కారును ఆ ఇంటి లోనికి పోనిచ్చాడు. నారాయణ రావు బాంబు వేస్తున్నప్పుడు మొదట చూసిన వ్యక్తి ఆ డాక్టర్ ఇంటి వాచ్ మాన్. అతను అరబ్బువాడు. వాడు నారాయణ రావును తన మొలలో వున్న బాకు తీసి చంప బోయాడు. అక్కడున్న ఇనస్పెక్టర్ చేయి అడ్డం పెట్టి ఇప్పడే చంపొద్దు...రహస్యాలు రాబట్టాలి అని వారించాడు. అతని చేతికి గాయం అయింది. కోర్టు విచారణలో కూడా ఈ అరబ్బు కాపలాదారుడే మొదటి సాక్షి. పోలీసు స్టేషనులో విచారణ సమయంలో నారాయణ రావుని నీవు హిందువువా మిస్లిం వా, నీ పేరేమిటని అడగ్గా హిందు, ముస్లిం తేడా తెలియకుండా వుండ డానికి తన పేరు బాబు అని అన్నాడు. కాని పోలీసులు నారాయణ రావు బట్టలన్నీ వూడ దీసి అతను హిందువని నిర్ధారించారు. ఇంతలో నైజామ్ ప్రధాని మీర్ లాయక్ అలి అక్కడికి వచ్చి నారాయణ రావునుద్దేసించి నిన్ను ఎవరు పంపారు, రాజ కుటుంబీకులా లేక సర్దార్ పటేలా అని ప్రశ్నించాడు. దానికి నారాయణ రావు తనే స్వయంగా ఈ పనికి పూనుకున్నానని చెప్పాడు. అలా రెండు రోజులు పలు రకాలుగా చిత్ర హింసలు పెట్టారు పోలీసులు. ఆ మరు దినం ఎదురు సెల్ గదిలో గండయ్య ఉన్నాడు. అతను అద్దెకు తీసుకున్న సైకిల్ పైన వున్న పేరును బట్టి దాని ఆధారంతో పోలీసులు గండయ్యను అరెస్ట్ చేశారని ఆ తర్వాతి తెలిసింది. పోలీసులు వరంగల్లు వెళ్లి నారాయణ రావు ఇంటిని శోధించారు. నారాయణ రావు తండ్రి తన కొడుకు అంత సాహసికుడు కాదన్నాడు. నిజ నిర్ధారణకు, అతడిని హైదరాబాదు తీసుకొచ్చి ఖైదీని చూపగా అతడు తన కొడుకే నని ఒప్పుకున్నాడు. ఆ తండ్రి తన కొడుకు ఇంత పనిచేశాడని కోప్పడలేదు, కొట్టలేదు, అసహ్యించు కోలేదు. కొడుక్కి అంతా మంచి జరుగు తుందని, దేవుడు రక్షిస్తాడని, దైర్యం చెప్పాడు కొడుక్కు. నారాయణ రావు తన కేసును వాదించ డానికి ఏ వకీలును నియమించు కోలేదు. తన కేసును తనే వాదించు కున్నాడు. విచారణ సమయంలో నారాయణ రావు తండ్రి వచ్చి నప్పుడు మిఠాయి తెచ్చి ఇచ్చే వాడు. ధైర్యం చెప్పేవాడు. నారాయణ రావు విచారణ సందర్భంలో తను తయారు చేసుకున్న ప్రతిజ్ఞా పాటాన్ని మళ్లీ, మళ్ళీ చెప్పేవాడు. నారాయణ రావు తండ్రి తనయుడి విడుదల కొరకు, పండరి నాథుడు విఠల్ దేవునికి మొక్కుకొని జుట్టు, గడ్డం, మీసాలు పెంచి సాధువులా జీవించాడు. చివరకు అత్యున్నత న్యాయస్థానం నారాయణ రావు పవార్ కు ఉరి శిక్ష విధించింది. అపుడు నారాయణ రావు పవార్ గర్వంగా "సర్ కటా సక్తే హై లెకిన్ స్ర్జుఆ సక్తే నహీ" అనిపండిత రాం ప్రసాద్ బిస్మిల్ల కవిత చరణా లను బిగ్గరగా పాడుకున్నాడు.1948 సంవత్సరం, సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ స్టేట్ స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. హైదరాబాద్ సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి వారి ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశారు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు.

## చైన్ స్నాచర్ అరెస్టు

**పార్వతీపురం మన్యం :** గత ఏడాది నుంచి పార్వతీపురం కేంద్రంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులను పట్టణ పోలీసులు ఛేదించారు. ఐదు చైన్ స్నాచింగ్ కేసులకు కేసులకు సంబంధించి ముద్దాయిని పట్టుకున్నారు. నిందితుడుపార్వతీపురం పట్టణంలో గల చాకలి వీధికి చెందిన బుక్కురు లక్ష్మణరావు గా గుర్తించారు. సిసి కెమెరాల్లో రికార్డ్ అయిన దుస్తులు ఆధారంగా ముద్దాయిని గుర్తించారుర. ముద్దాయి నుంచి ఐదు కేసులకుసంబంధించి దాదాపు 9 తులాల బంగారం ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి ముద్దాయి దోపిడీకి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారుర. .

## తుఫాను ధాటికి పంట నష్టం

ఉమ్మడి ప్రకాశంలో మిచౌంగ్ తుఫాను దెబ్బకు రైతులు విలవిల్లాడి పోతున్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా ఈదురు గాలులతో కూడిన కురిసిన వర్షం కురవడంతో సాగులో ఉన్నమిరప,కంది,పొగాకు,మినుము, వరి, మొక్కజొన్న పైర్లు నీట మునిగి నెలకొరిగాయి.జిల్లా లోని ఒంగోలు, చీరాల పర్చూరు నియోజకవర్గ ప్రాంతాల్లో ప్రధానంగా సాగులో ఉన్న పొగాకు, వరి,మిర్చి, శనగపంటలు నీట మునిగాయి.దీనితో చేతికి వచ్చిన పంట నీళ్ళ పాలు కావడంతో పంట పై పెట్టిన లక్ష రూపాయలు నీళ్ళ లో పోసినంత పనైందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.పర్చురు,కారంచేడుప్రాంతాల్లో 13 వేల ఎకరాల మాగాణి,2 వేల ఎకరాలు మిర్చి,శనగ,మొక్కజొన్న సాగుచేశారు.తుఫాను దాటికి పంట చేతికి అందే సమయంలో ముంపు కి గురైన పంట మునిగాయి.దీనితో సుమారు 5 వందల ఎకరాలు మిర్చి, పొగాకు,శనగ పంట దెబ్బతింది.వరి పంటలకు ఎకరాకు 40వేలు,మెట్టపంటలకు ఎకరాకు 80 వేల వరకు రైతు నష్టపోయే పరిస్థితి ఉందని అన్నదాతలు అల్లాడుతున్నారు. ఇక పశ్చిమ ప్రకాశం జిల్లా కంభం, చిన్న కంభం, పోరుమామిళ్ల పల్లి గ్రామాల్లో సుమారు 400 ఎకరాల్లో అరటి సాగు చేయగా..50 ఎకరాలకు పైగా అరటి తోటలు తుఫాను ప్రభావంతో నేలకొరిగాయి.పుల్లలచెరువు ప్రాంతాల్లో కంది,మినుము, పంటలు నేలకొరిగాయి.దీనితో రైతులు అపార నష్టం చవిచూసే పరిస్థితి నెలకొంది. నీరు లేని కరువు కాలంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి బతికించుకునినాలుగు నెలలుగా కంటికి రెప్పలా కాపాడుకున్న పైర్లు ఈదురు గాలులతో కూడిన వర్షంతో తమ కళ్లముందే నీటి పాలవుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మొత్తం గా చూసుకుంటే ఉమ్మడిప్రకాశం జిల్లా వ్యాప్తంగా 115 కోట్ల నుండి 120 కోట్ల రూపాయల వరకు పంట నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది..ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## రేవంత్‌కుకి శుభాకాంక్షలు

**- చంద్రబాబు , మాజీ ఎమ్మెల్యే సౌమ్య ఫోటోలో బ్యానర్లు**

**నందిగామ** తెలంగాణ ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ టీడీపీ నేతలు ఫ్లెక్సీలు పెట్టారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే సౌమ్య, టిడిపి అధినేత చంద్రబాబు, రేవంత్ రెడ్డిఫోటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ లో టీడీపీ కాంగ్రెస్ కు అనధికారికంగా సపోర్ట్ చేసిందనే సంకేతాలు ప్రజల్లోకి పంపే ప్రయత్నం గా చేసినట్లు ప్రజలు భావిస్తున్నారు.నందిగామ పట్టణం లో, వీరులపాడు మండల కేంద్రం లో బ్యానర్లు ఏర్పాటు చేసారు.

## జగిత్యాలలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబరాలు

**జగిత్యాల** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడాన్ని హర్షిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలుచేశారు.కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా భవన్ నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ, తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీగా తరలివెళ్లారు.తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో పాటు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్శ్రేణులుటపాసులు పేల్చి ,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకులు బండ శంకర్, మన్సూర్ అలీ, నక్క జీవన్, పులి రాము,మున్నా, బొల్లిశేఖర్, గుంటి జగదీశ్వర్, దుర్గయ్య, ద్యావరశ్రీనివాస్,చిట్ల అంజన్న,గౌతమ్ రెడ్డి,మ్యాన మహేష్, నేహల్, బీరం రాజేష్, పాల్గొన్నారు.

## నేడు పొలాస ఆలయంలో కుంకుమార్చన

**జగిత్యాల** జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర సహిత లాలితమత ఆలయంలో నేడు మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందని ఆలయ ఫౌండరీ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప ప్రకటనలోతెలిపారు.

శుక్రవారం ఉదయం10 గంటలకు లాలితమత దేవాలయంలో మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేస్తారని స్వరూప వివరించారు.అలాగే ఉదయం 11 గంటలకు ఆలయంలో ప్రతిష్టించిన108 శ్రీ చక్రాలకు సుహాసినిలు కుంకుమ పూజలు చేస్తారని, అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం ఉంటుందని ఆమే చెప్పారు.భగవత్ బంధువులందరు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని స్వరూప కోరారు.

## అమెరికా నుండి కాదు, అంతరిక్షం నుండి దిగివచ్చిన గుడివాడలో వైసీపీను ఓడించలేరు

**గుడివాడ :** గుడివాడ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రతి ఎన్నికలో డ్యూటీ ఎక్కి, దిగినట్లు ఒక అభ్యర్థి వచ్చి వెళుతూ ఉంటారని, తన గొంతులో ప్రాణం ఉన్నంతవరకు అమెరికా నుండి కాదు కదాఅంతరిక్షం నుండి వచ్చిన, గుడివాడలో వైసీపీని ఓడించలేరని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఎన్నికల అనంతరం తిరిగి రావినే టిడిపి ఇన్చార్జ్ అవుతారని ఆయన జోస్యం చెప్పారు.గుడివాడలో ఎమ్మెల్యేనాని మీడియాతో మాట్లాడారు. పక్క రాష్ట్రాల్లో ఎవరు గెలిచినా చంద్రబాబు వల్లే గెలిచారంటూ పచ్చ సైకోలు సంబరాలు చేసుకోవడం చూస్తుంటే నవ్వొస్తుందని ఎమ్మెల్యే నాని ఎద్దేవా చేశారు. గ్రేటర్హైదరాబాద్ పరిధిలో ఒక్క కాంగ్రెస్ అభ్యర్థి గెలవకున్నా, సిగ్గు లేకుండా పచ్చ బ్యాచ్ గాంధీ భవన్ ముందు టిడిపి జెండాలతో గంతులు వేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.ఒరిస్సా, మధ్యప్రదేశ్, బెంగాల్ మాదిరి, ఏ సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ దశాబ్దాల పాటు ఏపీ సీఎం గా కొనసాగుతారన్నారు. ప్రజలకు దూరమైన చంద్రబాబు ఎన్నటికీ సీఎంకాలేరని,తెలుగుతమ్ముళ్ళు కేవలం పగటి కలలకే పరిమితం అవుతారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు శిష్యులు సీఎంలు అవుతుంటే, సీఎం కాలేనని తెలుసుకున్న చంద్రబాబు మాత్రం వెక్కివెక్కిఏడుస్తున్నారని కొడాలి నాని అన్నారు. తెలంగాణలో ఎన్నికల్లో ఏ ఫలితాలు అయితే వచ్చాయో,ఏపీలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా టిడిపి, జనసేనకు అవే ఫలితాలు వస్తాయని ఎమ్మెల్యే నానిజోస్యం చెప్పారు. కేవలం ప్రతిపక్ష హోదా కోసమే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో దోస్తీ చేస్తున్నాడని ఎమ్మెల్యే నాని అన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న సబ్ రిజిస్టార్

**కడప** తన ఆస్తులపై టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణలకు పత్రికా ముఖ్యంగా సవాల్ విసిరిన అనంతరం, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరు సబ్ రిజిస్టర్ కార్యాలయ సబ్ రిజిస్టర్ 2 ఎస్.మహమ్మద్ రఫీ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు గుప్పించారు. తాను ఉదయం 10:00 నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్లు కొరకు వేచి ఉన్నప్పటికీ మధ్యాహ్నం 12కావస్తున్నా ఇక్కడి రిజిస్ట్రార్లు తమ విధులకు హాజరు కాలేదని, అడిగితే కడప కార్యాలయానికి విధులపై వెళ్ళామని చెబుతున్నారన్నారు. సబ్ రిజిస్టర్ రఫీ అవినీతికి పాల్పడుతూ ఇదేమిటని ప్రశ్నించినవారికి తనకు కడప వైసీపీ బడా నాయకుల అండదండలు ఉన్నట్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని. తాను, అలాగే రిజిస్ట్రేషన్ ల కొరకు వచ్చిన ప్రజలు ఉదయం నుండి ఇక్కడ పడిగాపులు కాస్తున్నఇద్దరు రిజిస్ట్రార్లలో ఒక్కరు కూడా విధులకు హాజరు కాలేదని ఆయన మండిపడ్డారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు బైటాయించి కాసేపునిరసన తెలియజేశారు. సబ్ రిజిస్టర్ రఫీ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి శాఖపరమైన చర్యలకు ఉపక్రమించమని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై సబ్ రిజిస్టార్ 1 రత్నమ్మను వివరణ కోరగాతాను డి.ఆర్ రిపోర్టు సమర్పించడానికి కడప డివిజనల్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు తెలియజేస్తూ, తమపై వచ్చిన అవినీతి ఆరోపణలను త్రోసిబుచ్చారు.

## ప్రజా ప్రభుత్వం ఏర్పడింది.. తెలంగాణ సంకెళ్లు తెగిపోయాయి.

**హైదరాబాద్** తెలంగాణ ప్రజలకు మరోసారి స్వాతంత్ర్యం వచ్చినట్టు అయింది. ప్రజలు కోరుకున్న తెలంగాణ మళ్ళీ వచ్చిందని టీపీసీసీ నేత మల్లు రవి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.. తొలి సంతకం ఆరు గ్యారంటీల మీద చేసి, తొలి ఉద్యోగం ఇచ్చి, ప్రగతి భవన్ ను జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా మార్చి, ప్రజా దర్బార్ కు శ్రీకారం చుట్టడం తో రాష్ట్రంలో తోలి రోజే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుంది.. ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఏఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితర నేతలు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షణీయమని అన్నారు.

# ఏఎంసీలో దీపావళి బక్షిద్

# 10 లక్షలు కొల్లగొట్టింది ఎవరు.?

- బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేతలతో పాటు అధికారులు కూడా దోపిడీకి తెగబడ్డారు.
- మార్కెట్లో ఆలస్యంగా వెలుగు చూసిన బోయిన్ పల్లి మార్కెట్లో దీపావళి పేరుతో గ్రేడ్ 2,3, సూపర్వైజర్లు సిబ్బంది వసూళ్ల పర్వానికి తెర లేపారు.
- గత మూడేళ్లుగా ఈ ఆనవాయితి కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు వెల్లడించారు.
- సేటు నమస్తే దీపావళి భక్షిత్ అంటూ ఒక్కో దుకాణానికి 8 నుంచి పదివేల రూపాయలు వసూలు చేశారు.
- సుమారు 300 పైచిలుకు దుకాణాలు,కమీషన్ ఏజెంట్ల నుండి వసూలు చేశారని విశ్వసనీయ సమాచారం.
- ఎండిబీ ఏ 8, కేఎస్ఆర్ బి16/1, టీవీ బీ 46 మొత్తం మార్కెట్లో ఈ మూడు దుకాణాలు మినహాయించి అందరూ దీపావళి మామూళ్లు చెల్లించుకున్నారు.
- ఐదేళ్ల నుంచి ఎటువంటి బదిలీలు లేకుండా బోయిన్ పల్లిలో మాకం వేసి స్థిరాస్థలను పెంచుకుంటున్న సిబ్బంది.
- గతంలో పొరుగు సేవలు అందించే సిబ్బంది కోట్లు కొల్లగొట్టడని సమాచారం.

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ 2021 డిసెంబర్ 20న మోండ నుండి విడిపోయి బోయిన్ పల్లి మార్కెట్ గా రూపాంతరం చెందిన మార్కెట్ యార్డ్. సుమారు ఇరవై ఒక్క ఎకరాల్లో విస్తరించి ఉన్న యార్డులో 175 కూరగాయల కమిషన్ ఏజెంట్లు,29 మంది గ్యేన్ మర్చంట్ లు, 2012 నుంచి 2013 మధ్యలో మరో 33 మంది కూరగాయల కమిషన్ ఏజెంట్లకు లైసెన్స్ లు మార్కెట్ శాఖ అందజేసింది.

ఆసియాలోనే అతిపెద్ద కూరగాయల మార్కెట్ గా పేరుగాంచిన బోయిన్ పల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ సగటున ఒక రోజుకి 25 వేల టన్నుల కూరగాయలను 17 రాష్ట్రాల నుంచి వివిధ రకాల కూరగాయలను మార్కెట్ యార్డుకు దిగుమతి అవుతున్నాయి. బోయిన్ పల్లి మార్కెట్ గా ఏర్పడిన యాడ్ కాంగ్రెస్ హయాంలో మొదటి చైర్మన్ గా ముప్పుడి గోపాల్ సేవలందించారు,తరువాత 2013,14 అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో బోయిన్ పల్లి మార్కెట్ రెండో చైర్మన్గా కదీర్ వల్లి బాధ్యతలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే, 2014 జూన్ రెండవ తారీకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మూడేళ్ల తరువాత ఫిబ్రవరి 2, 2017 న బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూడో చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన నరేందర్ గౌడ్, చైర్మన్ కార్యదర్శి ఇరువురు కలిసి ఎటువంటి అవినీతికి తావు లేకుండా మార్కెట్ యార్డుని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా,ప్రగతి పథంలో దూసుకుపోయేట్లు కృషి చేశారు.అదిగాక అత్యధికంగా 2017, 18 న వార్షిక ఆదాయం 13 కోట్ల ఆదాయాన్ని మార్కెట్ శాఖకు తీసుకువచ్చిన ఘనత బోయిన్ పల్లి మార్కెట్ కే దక్కింది.2018 గ్రేడ్ 3గా బాధ్యతలు చేపట్టిన అధికారి 2021న గ్రేట్ 2 గా పదోన్నతి పొంది,గత ఐదేళ్లుగా ఇక్కడే మకాం వేసి విధులు నిర్వహిస్తున్నారు.నాలుగో చైర్మన్ గా 2019 అక్టోబర్ 30 న బాధ్యతలు చేపట్టిన టిఎన్ శ్రీనివాస్ అక్టోబర్ 28, 2021 వరకు కమిటీ కొనసాగింది. తర్వాత మూడు నెలల పాటు కమిటీ లేకపోవడంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణలో మార్కెట్ కార్యకలాపాలు కొనసాగాయి. ఫిబ్రవరి 6/2023 ఐదో చైర్ పర్సన్ గా రాగిరి హారిక బాధితులు చేపట్టడం జరిగింది.గత ఐదేళ్లల్లో రెండేళ్లు జాతీయ విపత్తుల కారణంగా( కోవిడ్ కారణంగా) అధికారులు దీపావళి కానుకలకు దూరంగా ఉండి 2021 నుండి 2023 వరకు మూడేళ్లు నిరంతరంగా దీపావళి పేరుతో ప్రతి ఏటా 10 నుంచి 15 లక్షలు పై చిలుకు వసూలు చేసినట్లు విశ్వసనీయ సమాచారం.మార్కెట్ శాఖ నుంచి 50వేల పై చిలుకు గౌరవ వేతనం పొందుతూ మరోవైపు కర్మచారి (స్లీపర్) రహదారులు, అంతర్గత రోడ్లు చిమ్మే కర్మచారులు సార్ “దసరా, దీపావళి ఇనాం” పేరుతో తీసుకునే కానుకలు. ఇటువంటి పనికి మాలిన పని చేస్తూ శాఖ తలదించుకునే విధంగా వ్యవహరిస్తూ కాసులు వెనకేసుకోవడం, ప్రశ్నిస్తే సాధారణమైనా విషయం ఏటా మేము అడగడం, కమీషన్ ఏజెంట్లు ఇవ్వడం కామన్ అంటూ బదులిచ్చారు.నిజంగా సిగ్గుపడాల్సిన విధంగా వారి వేషాలు ఉన్నాయి.సాక్షాత్తు కొద్దిమంది ఇలా అడగడాన్ని నిలదీయగా సాధారణంగా ప్రతివారు ఇచ్చే కానుకలే అంటూ కొట్టి పారేసిన గ్రేడ్-2-3 సూపర్వైజర్లు.ఇంత అవినీతి కంపును శాఖకి మరకలాగ రాస్తుంటే, డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో వీరి ఆటలు మరింత పెట్రేగిపోయాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిద్రమత్తు వీడి బోయిన్ పల్లి మార్కెట్లో విధులు మరచి నిధులు వేటలో ఉన్న” గ్రేట్ 2 నుండి మొదలుకొని సిబ్బంది వరకు ఇదే తంతు.అలాగే వీరిపై చర్యలు శూన్యం, ఇప్పటికైనా బదిలీలు చేయాల్సిన సమయం ఆసన్నమైంది, లేకపోతే ఈ పాపములో పై అధికారులు కూడా వాటా ఉందని మార్కెట్ వర్గాలు గుసగుసలాడుతున్నారు.

### మైనంపల్లికి తలసాని శంకర్ యాదవ్ ఫిర్యాదు:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో గ్రేడ్ 2 మొదలుకొని,సిబ్బంది వరకు ఏళ్ల తరపడి పాతుకుపోయారని,సేవలు పక్కనపెట్టి వసూళ్లకు తెర లేపారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు తలసాని శంకర్ యాదవ్ ఫిర్యాదు చేశారు.మార్కెట్ అభివృద్ధి కోసం కమిషన్ ఏజెంట్లు తమ వంతు పాత్ర పోషిస్తుంటే,కిందిస్థాయి సిబ్బంది వల్ల పలు ఆటంకాలు తలెత్తుతున్నాయని మైనంపల్లికి ఆయన వివరించారు.



### మార్కెట్ శాఖలో విజిలెన్స్ విభాగం ఉందా ?

రాష్ట్రంలో ఉన్న 193 మార్కెట్ యార్డులో అత్యధికంగా గత ఐదేళ్ల నుంచి అవినీతి బాగోతాలు బహిర్గతమైన కూడా,సామాన్యులు కమీషన్ ఏజెంట్లు,ఖరీదు దారులు, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఏ రోజు స్పందించిన పాపాన పోలేదని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి.పత్రికల్లో వచ్చే కథనాలు ఆధారంగా సదరు వ్యక్తి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన కూడా అడుగు ముందుకు వేయలేని దయనీయమైన దుస్థితిలో విజిలెన్స్ అధికారులు ఉన్నారంటే సిగ్గుపడాల్సిందే. మరో గొప్ప విషయం ఏమిటంటే 2019, 2021 న కమిటీ పై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో కదిలిన విజిలెన్స్ అధికారులు,ఆశ్చర్యం ఏమిటంటే 2019, 2021 మధ్య కాలంలో వైస్ చైర్మన్ గా ఉన్న వ్యక్తి వద్దకు వెళ్లి నీపై ఆరోపణలు ఉన్నవి, ఉన్నతాధికారులతో సెటిల్ చేసుకో లేనిపక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని విజిలెన్స్ అధికారులు దూత ఒకరు హెచ్చరించినట్లు విశ్వాసనీయ సమాచారం ? లోపాయి కారికంగా విజిలెన్స్ అధికారులే అవినీతి పాపంలో భాగస్వాములై మార్కెట్ శాఖ ఆదాయానికి పరోక్షంగా గండి కొడుతున్నారు.కాంగ్రెస్ హయాములోనైనా మార్కెట్ శాఖకి పూర్వ వైభవం వస్తుందని చేవెళ్లకు చెందిన ఓ రైతు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు,గతంలో రైతన్నకి పెద్ద పీఠం వేసిన ప్రభుత్వాలలో ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్సే అంటూ,ఈసారి బోయిన్ పల్లి మార్కెట్ లో ఎవరైనా అవినీతి కి కానీ,రైతు పట్ల చిన్నచూపు చూస్తే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని చేవెళ్ల రైతులు స్పష్టం చేశారు.

## ముగిసిన తొలి కేబినెట్ భేటీ

సమస్యలపై భేటీలో చర్చించినట్లు తెలిసింది. హాట్ హాట్ గా తొలి క్యాబినెట్ సమావేశం జరిగింది. ముఖ్యంగా విద్యుత్ రంగంపై సీరియస్ గా రివ్యూ జరిగింది. విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. విద్యుత్ శాఖలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దాచిపెట్టడంపై సీఎం సీరియస్ అయినట్లు సమాచారం. విద్యుత్ సంక్షోభం తెచ్చేలా కుట్ర జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నేటిలోగా పూర్తి వివరాలతో రావాలని ఆదేశించారు.విద్యుత్ శాఖలో ఇప్పటివరకు రూ.85 వేల కోట్ల అప్పులు ఉన్నాయని విద్యుత్ అధికారులు సీఎంకు చెప్పారు. చివరికి ఆ సమావేశానికి సీఎండీ ప్రభాకర్ రావును కూడా తీసుకురావాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆయన మూడు రోజుల క్రితమే రాజీనామా చేయగా ఆమోదించొద్దని ఆదేశించారు. కచ్చితంగా నేటి రివ్యూకు ప్రభాకర్ రావును రప్పించాలని అధికారులను ఆదేశించారు. గత పదేళ్ల కింద చేసిన ప్రతి ఖర్చు మీద శ్వేత పత్రం రూపొందించే పని మీద దృష్టి పెట్టాలని అధికారులను కోరారు. ఆరు గ్యారంటీల్లో మొదటి రెండు గ్యారంటీలను ఈ నెల 9 నుంచి అమలు చేయడానికి కేబినెట్ ఆమోదించింది.

## నా పేరుకి ముందు తరవాత గౌరవ వాచకాలొద్దు

ముందుకు కొనసాగాలని పిలుపునిచ్చారు. పార్టీ గవర్నెన్స్ మోడల్ ప్రజలందరికీ నచ్చిందని అందుకే ప్రతిసారీ తమనే ఎన్నుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వ వ్యతిరేకతను బీజేపీ అర్థం చేసుకుని ప్రజల ఆకాంక్షల మేరకు పని చేయడమే ఈ గెలుపునకు కారణమని నేతలతో చెప్పారు ప్రధాని. వరుసగా రెండోసారి ఎన్నికవడంలో బీజేపీ 57% విజయం సాధించగా కాంగ్రెస్ కేవలం 20%కే పరిమితమైందని గుర్తు చేశారు. స్థానిక పార్టీల విషయంలో ఇది 49%గానే ఉందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్ యాత్రలో ఎంపీలందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ వివరించాలని సూచించారు. భారతీయ జనతా పార్టీకి చెందిన 10 మంది ఎంపీలు తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 12 మంది బీజేపీ నేతలు విజయం సాధించారు. వీరిలో పది మంది బీజేపీ ఎంపీలు తమ లోక్ సభ సభ్యతానికి బుధవారం రాజీనామా చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీలో కాలు పెట్టేందుకు ఎంపీ పదవికి కాషాయ పార్టీ నేతలు రాజీనామా చేస్తున్నారు. అయితే రాజస్థాన్ ముఖ్యమంత్రి రేసులో ఉన్న బాబా బాలక్ నాథ్, రేణుకా సింగ్ ఇంకా రాజీనామా చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా నేతృత్వంలో ఎంపీల బృందం రాజీనామాలు సమర్పించేందుకు బుధవారం స్పీకర్‌ను కలిసింది. అనంతరం 10 మంది ఎంపీలు నేడు తమ లోక్ సభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కు విడివిడిగా లేఖలు అందజేశారు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రి అభ్యర్థులపైనే మేధోమథనం జరుగుతోంది. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే కీలక అభ్యర్థులతో సమావేశమయ్యారు. దాదాపు నాలుగు న్నర గంటల పాటు చర్చించారు. ఈ సమావేశంలో మూడు రాష్ట్రాలకు ముఖ్యమంత్రి రేస్‌లో ఉన్న అభ్యర్థులతో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. మూడు రాష్ట్రాల పార్టీ ఇన్‌ఛార్జ్‌లతోనూ సమావేశమయ్యారు అమిత్‌షా, జేపీ నడ్డా.

## అద్దె చెల్లించరు కరెంట్ బిల్లు కట్టరు

చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశామని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.ఆర్మూరు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రెండు సార్లు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఆయన ఆడిందే ఆట.. పాడిందే పాట అన్నట్లుగా మారిందన్న విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్మూరులో ఆర్టీసీ స్థలాన్ని లీజుకు తీసుకుని మాల్ నిర్మించారు. నిబంధనల ప్రకారం అద్దెలు చెల్లించాల్సి ఉన్నా చెల్లించడం లేదు కరెంట్ బ కాయిలు కూడా చెల్లించడం లేదు. కానీ ఆ మాల్ లోని థియేటర్లను దుకాణాలను అద్దెకు ఇవ్వడం ద్వారా భారీ ఆదాయాన్ని పొందుతున్నారు. కానీ ఇంత కాలం అధికారంలో ఉండటం వల్ల ఆర్టీసీ అధికారులు.. కరెంట్ ఉద్యోగులు గట్టిగా అడగలేకపోయారు. ఏమైనా అంటే ప్రభుత్వం వైపు నుంచి వేధింపులు ఉంటాయన్న కారణంగా ఆగిపోయారు. కానీ పది కోట్లకుపైగా రావాల్సి ఉండటంతో ప్రభుత్వం మారగానే అధికారులు కొరడా ఝులిపించారు. అదే సమయంలో ఆర్మూరులో ఆయన కూడా స్వయంగా ఓడిపోయారు. ఏకంగా మూడో స్థానానికి పడిపోయారు. మొదటి స్థానంలో బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి నిలిచారు. రెండో స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నారు. దీంతో ఇక ఆయన పవర్ పోయిందనుకుని అధికారులు బకాయిల కోసం రంగంలోకి దిగారు. తన మాల్ సీజ్ చేయడంపై జీవన్ రెడ్డి ఇంకా స్పందించలేదు. ఏకంగా పది కోట్ల రూపాయలు కట్టాల్సి ఉండటంతో ఆయన కూడా ఏమీ చెప్పడం లేదు. మీడియాకు అందుబాటులోకి రాలేదు.

## ఏపీ భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన కూటమి

జనసేనను ఏ పార్టీలో కలపను, బతికినా, మరణించినా పార్టీ ఎక్కడకూ వెళ్లదన్నారు. అభిమానం, ప్రేమ ఓట్ల రూపంలో బదిలీ కాకుంటే మీరిచ్చే నినాదాలు సాధ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి ఎవరన్నది తాను, చంద్రబాబు కలసి కూర్చుని నిర్ణయించుకుంటామని చెప్పారు. తాను తెలుగుదేశం పార్టీ వెనక నడవటం లేదని, కలసి నడుస్తున్నామని చెప్పారు. ఎన్నికల గురించి తాను ఎప్పుడూ ఆలోచించనని ఆయన అన్నారు. తాను బీజేపీలో చేరితే కోరకున్న పదవి లభిస్తుందన్నారు. కానీ విభజన జరిగి పదేళ్లవుతున్నా ఏపీకి రాజధానికి దారేది అంటే చెప్పలేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. మీ భవిష్యత్ కోసం తాను అందరి చేత తిట్లు తింటున్నానని అన్నారు. విజయానికి దగ్గర దారులు లేవని పవన్ అన్నారు. తనకు నినాదాలు కొత్త కాదని, చపట్లు కొత్తేమీ కాదని అందరూ ఓటేయాలని ఆయన కోరారు. రాజకీయాలు కలుషితమయ్యాయని యువత ముందుకు రావడం లేదన్నారు. మీకు పాతికేళ్ల భవిష్యత్ ఇస్తే తనకు అంతకు మించిన ఆనందం మరొకటి ఉండదన్నారు. స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరించవద్దని తాను అమిత్ షాతో చెప్పిన తర్వాతనే అది ఆగిందన్నారు. తాము అధికారంలోకి వస్తే పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని చెప్పారు. డబ్బులు లేకుండా పార్టీని నడుపుతున్నానని చెప్పారు. అది మీ అందరి ప్రేమ అభిమానం వల్లనే సాధ్యమయిందన్నారు. పొగిడితే కొందరు ఉప్పొంగి పోతారని, కానీ తాను మాత్రం ప్రతి కష్టానికి ఉప్పొంగి పోతానని చెప్పారు. 151 సీట్లు వైసీపీకి ఇస్తే కనీసం జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఈ తరాన్ని కాపాడుతూ రాబోయే తరాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని భావించి తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. సినిమాల్లోనే తాను ఉండి ఉంటే తనకు ఎటువంటి ఇబ్బందులు ఉండేవి కావని, కానీ ప్రజల కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. 2014లో తాను టీడీపీ, బీజేపీకి అండగా ఉంది కూడా విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదేనని అన్నారు. కానీ 2019లో మాత్రం అది కుదరలేదు. 2024లో మాత్రం ఏపీ భవిష్యత్ బంగారుమయం చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌పై తన అభిప్రాయాన్ని కేంద్రహోంమంత్రి అమిత్ షా గౌరవించారని ఆయన చెప్పారు. అందుకే విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కాకుండా ఆపగలిగామని పవన్ స్పష్టం చేశారు. విశాఖ ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించిన జనసేన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తాను ప్రజల భవిష్యత్తుపై ఆలోచిస్తానని, అధికారం కోసం కాదని చెప్పారు. మార్పు కోసమే తాను ఓట్లు అడుగుతానని పవన్ పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో వలసలు ఆగాలని, ఉపాధి కల్పించాలని పవన్ కోరుకున్నారు. ఓటమికి తాను భయపడనని, లక్ష్యముంటే భయమెందుకని ప్రశ్నించారు. తన వద్ద డబ్బులు లేవని.. అయినా ప్రజల ప్రేమాభిమానాలతో జనసేనను నడుపుతున్నానని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను ప్రయత్నం చేస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## ఆపరేషన్ కేసీఆర్ షురూ.?

సమయంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం.. సీఎంగా కేసీఆర్, మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్, ఎంపీగా కవిత ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఇక వీళ్లంతా కలిసి ప్రాజెక్టు అలైన్‌మెంట్లు, డిజైన్లు మార్చేసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిని, అంచనాలను పెంచారని భాస్కర్ ఆరోపించారు. మొత్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవాలని ప్రణాళిక రచించారని.. దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని ఏసీబీని భాస్కర్ కోరారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా.. అన్నారం బ్యారేజీ వద్ద లీకులు కనిపించాయని ప్రస్తావించారు. ఈ ఘటనలే అవినీతి జరిగిందనడానికి నిదర్శనాలని చెప్పుకొచ్చారు. కాగా.. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని హస్తం పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తూ రాగా కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తొలిరోజే ఏసీబీకి ఫిర్యాదు అందటం సర్వాత్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ప్రచారంలో ప్రతి సభలో రేవంత్ రెడ్డి చెప్తూ వస్తున్నట్టుగా కేసీఆర్‌పై చర్యలు తీసుకునేందుకు తొలిరోజు నుంచి కాంగ్రెస్ సర్కారు పావులు కదుపుతోందా అన్న ఉత్కంఠకు తెరలేచింది. దీంతో సినిమా మొదలైంది అంటూ కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## జగన్‌కు కేంద్రం గుడ్ న్యూస్

నానుతోంది. అనేక ప్రాంతాల్లో ఇంకా నీటిలోనే ఉన్నాయి. ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలను తీసుకుంటోంది. కాంచీపురం, తిరువళ్లూర్, చెంగల్పట్టు వంటి ప్రాంతాల్లో అతి భారీ వర్షం కురిసింది, తుఫాన్ ప్రభావం వల్ల.ఈ పరిస్థితుల మధ్య- కేంద్ర ప్రభుత్వం ఏపీకి తీపి కబురు ఇచ్చింది. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ కింద కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ మేరకు జాతీయ విపత్తు నిర్వహణ విభాగాన్ని పర్యవేక్షిస్తోన్న కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదం తెలిపింది. రాష్ట్ర విపత్తు నిర్వహణ కింద తక్షణ చర్యలను చేపట్ట డానికి అవసరమైన నిధులను మంజూరు చేసింది. దీని విలువ 493.60 కోట్ల రూపాయలు. రెండో విడతగా ఈ నిధులను విడుదల చేసింది కేంద్ర హోం మంత్రిత్వ శాఖ. గతంలో ఏపీ వాటా గా 493 కోట్ల రూపాయలు చెల్లించిన విషయం తెలిసిందే. అదే సమయంలో మిఛౌంగ్ తుఫాన్ బారిన పడ్డ తమిళనాడుకు 450 కోట్ల రూపాయలను విడుదల చేసింది. ఈ రెండు రాష్ట్రాల ప్రభు త్వాలు ఈ మొత్తంతో సహాయక పునరావాసాన్ని కల్పించాల్సి ఉంటుంది. రోడ్ల మరమ్మతు, విద్యుత్ పంం ణీ- డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపర్చడం, మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం వంటి పనుల ను చేపట్టాల్సి ఉంటుంది. వరద నీటి కాల్వల్లో పూడిక తీత పనులను నిర్వహించాల్సి ఉంటుంది.

## ఆ ఒక్కటే మైనస్

రైతులు, దళితులను, బీసీలను ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలను తెచ్చి జనాలకు పంచి పెట్టారు.

### అభివృద్ధిలో..

జిల్లాలను విభజించారు. ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఇక దళితులు, మైనారిటీలకు, బీసీలకు ప్రత్యేక పథకాలను రూపొందించి అందరి మన్ననలను పొందారు. ఇక తిరుగులేదన్న నేతగా భావించిన కేసీఆర్ ఆయన వ్యవహార శైలి ఆయనతో పాటు పార్టీకి ముప్పు తెస్తుందని ఊహించనూ కూడా లేదు. తనను ప్రజలు పక్కన పెడతారని ఆయన భావించి ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇంత అభివృద్ధి చేస్తూ సంక్షేమంలో కూడా రాష్ట్రాన్ని దేశంలో కల్లా ముందు నిలిపిన తనను ప్రజలు ఛీత్కరించుకుంటారని ఊహించనూ లేదు.

### సంక్షేమంలో..

కానీ అన్నీ చేసినా కేసీఆర్ జనంలో కలవకపోవడం ప్రగతి భవన్ ను వీడి రాకపోవడం ఆయనకు మైనస్ అయింది. తనకు తానే ప్రజలను దూరం చేసుకున్నారు. కేసీఆర్ సరిగా వ్యవహరించి ఉంటే నిజానికి తెలంగాణలో మరో దశాబ్దకాలం కేసీఆర్ కు ఎదురుండేది కాదు. నేతలను దగ్గరకు రానివ్వకపోవడం, ఎమ్మెల్యేలకు లబ్దిదారుల ఎంపిక బాధ్యతను అప్పగించడంతో ప్రభుత్వం ప్రజలకు దూరమయింది. కనీసం తమ గొంతు విప్పడానికి కూడా ఆయన అంగీకరించలేదు. స్వేచ్ఛను కాలరాశారన్న అపప్రథను మూటగట్టుకున్నారు.

### అంతా చేసినా..

నియంతలా వ్యవహరించి కేసీఆర్ వల్ల రాష్ట్రం వచ్చినా బాగుపడినా ఆయన వ్యక్తిత్వం మాత్రం తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురి చేసింది. విపక్షాలకు దొరల పాలన అంటూ నినాదాన్ని అందించింది కూడా కేసీఆర్ మాత్రమే. మరెవ్వరూ కాదు. ఆయనే బాగుంటే అన్న సామెత ఇక్కడ అక్షరాలా కేసీఆర్ కు వర్తిస్తుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కేవలం తక్కువ శాతం ఓట్లతో అధికారానికి దూరం కావాల్సి వచ్చింది. ఫార్మ్ హౌస్ కు పరిమితం కావాల్సి వచ్చింది. ఇది ప్రజాస్వామ్య దేశమని విస్మరించిన కేసీఆర్ తన సొంత రాజ్యంలా భావించడమే పీఠానికి ముప్పు తెచ్చి పెట్టింది.

## జగన్‌కు కేంద్రం గుడ్ న్యూస్

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** చైనాలో అంతుచిక్కని న్యుమోనియా పసిపిల్లలను బాగా ఇబ్బంది పెడుతోంది. ఈ లక్షణాలతో పెద్దసంఖ్యలో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సైతం ఇప్పటికే రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ప్రజారోగ్యం, ఆస్పత్రుల సన్నద్ధతపై పలు కీలక సూచనలు చేసింది. అయితే ఈ సమయంలోనే ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చైనా న్యుమోనియా తరహా కేసులు బయటపడ్డాయంటూ మీడియాలో వచ్చిన కథనాలు దేశ ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. కొవిడ్ మహమ్మారి కారణంగా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా బాగా దెబ్బతిన్న ప్రజానీకం న్యుమోనియా కేసులు ఇండియాలోనూ నమోదయ్యాయన్న వార్తలతో కంగారు పడిపోయారు. అయితే ఈ వార్తలకు కేంద్రం చెక్ పెట్టింది. ఢిల్లీ ఎయిమ్స్‌లో నమోదైన కేసులు చైనాలో వెలుగుచూసిన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లతో ముడిపడి ఉన్నాయనే వార్తా కథనాలను కేంద్రం కొట్టిపారేసింది. ఇవి పూర్తిగా తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయంటూ కేంద్ర ఆరోగ్యశాఖ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఎయిమ్స్‌లో వెలుగు చూసిన ఏడుకేసులకు చైనాతో సహా ప్రపంచవ్యాప్తంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటనలో పేర్కొంది. 2023 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య ఢిల్లీ ఎయిమ్స్‌లో నమోదైన ఏడు కేసులతో ఎలాంటి భయం అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.2023 జనవరి నుంచి ఇప్పటి వరకూ జరిపిన పరీక్షల్లో ఎలాంటి మైకోప్లాస్మా న్యుమోనియా కేసులు వెలుగుచూడలేదని పేర్కొంది. ఎయిమ్స్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మైక్రోబయాలజీలో ఇప్పటి వరకూ 611 శాంపిళ్లను పరీక్షించినట్లు వివరించింది. మన దేశంలో ఇప్పటి వరకూ మైకోప్లాస్మా న్యుమోనియా కేసులు బయటపడలేదన్న కేంద్ర ఆరోగ్యశాఖ ఈ న్యుమోనియా గురించి ఎప్పటి కప్పుడు రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. రాష్ట్రాల ఆరోగ్యశాఖ అధికారులతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు వివరించింది.మరోవైపు న్యుమోనియా తరహా లక్షణాలతో చైనాలో పెద్దసంఖ్యలో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో ప్రపంచదేశాలు కలవరపడుతున్నాయి. అయితే శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలు అని చైనా చెబుతూ వస్తోంది. డబ్ల్యూహెచ్ఓ సైతం ఈ కేసులపై నివేదిక కోరింది.

ఈ నేపథ్యంలోనే కేంద్రం సైతం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. చైనాలోని పరిస్థితులను పరిశీలిస్తున్నామన్న కేంద్రం ప్రస్తుతం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. అయితే ప్రజారోగ్య సంరక్షణ, ఆసుపత్రుల సంసిద్ధతపై చర్యలు తీసుకోవాలని ఇటీవల జరిపిన సమీక్షలో సూచించింది. ఆస్పత్రులలో బెడ్లు, మందులు, పీపీఈ కిట్లు, టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని కేంద్రం సూచించింది.

## మహిళలకు రేవంత్ సర్కార్ శుభవార్త

రూ.10 లక్షలకు పెంపుతో పాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం గ్యారెంటీలను అమల్లోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు. డిసెంబర్ 9 నుంచి.. ఆధార్ కార్డు ఉన్న ప్రతి మహిళ.. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించొచ్చని స్పష్టం చేశారు. ఈ రెండు గ్యారంటీలపై కేబినెట్ ఆమోదం తెలుపగా ఆయా శాఖల అధికారులతో నేడు రోజు సీఎం రేవంత్ రెడ్డి సమీక్షిస్తారని తెలిపారు. మరోవైపు ఎల్లుండి అసెంబ్లీ సమావేశం నిర్వహించనున్నట్టు శ్రీధర్ బాబు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, ప్రొటెం స్పీకర్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. ప్రొటెం స్పీకర్‌ను గవర్నర్ నియమించిన తర్వాత వారి చేతుల మీదుగా ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగం ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. సీఎంగా రేవంత్ రెడ్డితో పాటు 11 మంత్రుల ప్రమాణస్వీకారంతో కాంగ్రెస్ సర్కారు కొలువుదీరగా ఆ వెంటనే సచివాలయంలో కేబినెట్ మీటింగ్ నిర్వహించారు. తొలిరోజే సుదీర్ఘంగా సాగిన కేబినెట్ సమావేశానికి సంబంధించి వివరాలను మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మార్పు కోరుకున్న తెలంగాణ ప్రజలకు వచ్చే ఐదేళ్లలో ఆ మార్పును చూపిస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై సుదీర్ఘంగా చర్చించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వంద రోజుల్లోపు అన్ని గ్యారెంటీలను అమలు చేసే దిశగా చర్చలు చేపట్టనున్నట్టు మంత్రి పేర్కొన్నారు. అయితే.. గ్యారెంటీల అమలు కోసం 2014 నుంచి డిసెంబర్ 7, 2023 వరకు ప్రభుత్వ ఖర్చులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని అధికారులను కోరినట్టు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటీ, గ్యారెంటీల అమలుకు కావాల్సిన నిధులు, వనరుల సేకరణ లాంటి అంశాలపై భేటీలో చర్చించినట్టు తెలిపారు.24 గంటల కరెంటు ఇవ్వటం కాంగ్రెస్ సర్కారు గ్యారెంటీ అని తెలిపిన శ్రీధర్ బాబు రాష్ట్రంలో పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా సాగుకు 24 గంటల కరెంటు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు శ్రీధర్ బాబు తెలిపారు. దీనిపై కూడా శుక్రవారం రోజు సీఎం రేవంత్‌రెడ్డి విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో సమీక్షిస్తారన్నారు. గత తొమ్మిదేళ్లుగా విద్యుత్‌కు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా వ్యవహరించలేదన్న మంత్రి.. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలుపై సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై కూడా కేబినెట్‌లో చర్చించామని శ్రీధర్ బాబు తెలిపారు. మరోవైపు తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను ఆయా జిల్లాలకు సంబంధించిన మంత్రులు పరిశీలిస్తారని శ్రీధర్ బాబు తెలిపారు.

## అండగా వుంటాం

**- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే దొరబాబు**

**పిఠాపురం** మిచౌంగ్ తుఫాను భీభత్సానికి నష్టపోయిన రైతాంగాన్ని,అలాగే.,తుఫాను కారణంగా ఏర్పడ్డ తీవ్ర సుడిగాలికి నిరాశ్రయులైన ప్రతీ ఒక్క కుటుంబాన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుని,అండగా నిలబడుతుందని,ఏ ఒక్క బాధితులూ ఆందోళన చెందవద్దని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు బాధితులకు భరోసా ఇచ్చారుపిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే దొరబాబు పర్యటించి,మిచౌంగ్ తుఫాను భీభత్సం కారణంగా మునిగిన పంటచేలను,కాలనీలను,అలాగే.,టోర్నడో వలన శిథిలమైపోయిన ఇళ్ళను అధికారులతో కలిసి పరిశీలించారు.వాయిస్ ఓవర్:- మిచౌంగ్ తుఫాను పిఠాపురం నియోజకవర్గంలో భయానకం సృష్టించి,రైతులు,సామాన్య ప్రజలకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.ఈ నేపథ్యంలో పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు ఇరిగేషన్,రెవెన్యూ,మండల ప్రజాపరిషత్,ఆయా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నియోజకవర్గంలో పర్యటించారు..గొల్లప్రోలు మండలం చేబ్రోలు-ఏ.కే.మల్లవరం మధ్యలో గండిపడిన పీబీసీ కాలువను,అలాగే.,నీటమునిగిన పంటచేలను పరిశీలించారు.తక్షణం గండిని పూడ్చే చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే దొరబాబు ఆదేశించారు.రైతులతో మాట్లాడి,తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అధైర్యపడొద్దని చెప్పారు..అలాగే.,గొల్లప్రోలులో నీటమునిగిన జగనన్న కాలనీలో పర్యటించి,మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు.అలాగే.,మిచౌంగ్ తుఫాను కారణంగా ఏర్పడిన టోర్నడో వలన పిఠాపురం మండలం పీ.దొంతమూరులోను,యూ.కొత్తపల్లి మండలం కొండెవరంలోను దెబ్బతిన్న సుమారు నూట ముప్పై ఇళ్ళను పరిశీలించారు.నిరాశ్రయులైన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే దొరబాబు పరామర్శించారు..ప్రతీ బాధిత కుటుంబాన్నీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని,ఆందోళన చెందవద్దని వారికి భరోసా ఇచ్చారు..తక్షణ సహాయంగా బియ్యం,నిత్యావసర సరుకులు,నగదు ఎమ్మెల్యే దొరబాబు తన చేతులమీదుగా అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మీడియాతో మాట్లాడారు..పిఠాపురం తహశీల్దార్ పీ.త్రినాథరావు,ఎంపీడీఓ చిన్నారావు,గొల్లప్రోలు ఎంపీపీ అరిగెల అచ్చియమ్మారామన్నదొర,జడ్పీటీసీ ఉలవకాయల లోవరాజు,కడిమిశెట్టి కుమారభాస్కరరెడ్డి,మొగలి బాబ్జీ, పిఠాని కాశీ తదితరులు పాల్గొన్నారు.



# హాయ్ నాన్న... ట్విట్టర్ రివ్యూ వచ్చేసింది

## ఓవరాల్‌గా ఫ్యామిలీ అడియన్స్ మెప్పించిన హాయ్ నాన్న

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన తాజా చిత్రం 'హాయ్ నాన్న'. నాని 30గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. తాజాగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా సోషల్ మీడియా రివ్యూలు చూసుకుంటే.. బొమ్మ బ్లాక్ బస్టర్ అని తెలుస్తుంది. కథలోకి వెళితే.. ముంబైకి చెందిన విరాజ్(నాని) ఓ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్. తన కూతురు మహి(బేబీ కియారా ఖన్నా) అంటే విరాజ్‌కు ప్రాణం. పుట్టుకతోనే అరుదైన వ్యాధితో బాధపడతున్న మహికి అన్నీ తానై చూసుకుంటాడు. అయితే ప్రతి రోజు రాత్రి కూతురికి సరదాగా కథలు చెప్పడం విరాజ్‌కి అలావాటు. ఆ కథల్లోని హీరో పాత్రని నాన్నతో పోల్చుకోవడం మహికి అలవాటు. ఓ సారి అమ్మ కథ చెప్పమని అడుగుతుంది మహి. నువ్వు క్లాస్ ఫస్ట్ వస్తే చెబుతానంటాడు. అమ్మ కథ కోసం కష్టపడి చదివి క్లాస్ ఫస్ట్ వస్తుంది. అయినా మహికి తన అమ్మ కథని చెప్పడు విరాజ్. అయితే మహికి అమ్మ గురించి చెప్పడానికి విరాజ్ ఎందుకు ఆలోచిస్తుంటాడు. అసలు విరాజ్ భార్య ఎవరు, ఆమె ఎందుకు విరాజ్‌ను వదిలేసి వెళ్ళిపోయింది ?, విరాజ్ జీవితంలోకి యశ్న (మృణాల్ ఠాకూర్) ఎలా వస్తోంది ? అనేది తెలియాలంటే హాయ్ నాన్న మూవీ చూడాల్సిందే. ఇక ఈ సినిమా చూసిన నెటిజన్లు హాయ్ నాన్న ఒక ఎమోషనల్ రైడ్ అని చెబుతున్నారు.

ముఖ్యంగా కథలోని భావోద్వేగాలు, మలుపులు, నాని, మృణాల్, బేబి కియారా నటన, సినిమా బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు హైలెట్‌గా నిలిచాయని చెబుతున్నారు.

అయితే సినిమాలో కొన్ని సీక్వెన్స్ స్లోగా సాగడం, అలాగే కొన్ని రొటీన్ సీన్స్ సినిమాకి మైనస్ అయ్యాయని తెలిపారు. ఓవరాల్ గా ఈ 'హాయ్ నాన్న' చిత్రం

# ఆపద సమయాల్లో చేయూతనందిద్దాం





మిగ్‌జాం తుపాను కారణంగా తమిళనాడును వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. భారీ వర్షాల ధాటికి వరదలు పోటెత్తడంతో చెన్నైతో పాటు కాంచీపురం, నాగపట్టనం, కడ్డళూరు, తిరువళ్లూర్‌ను వరదలు ముంచెత్తాయి. చెన్నైలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. సహాయక సిబ్బంది ఎంత శ్రమిస్తున్నా రోడ్లు వరదతో జలమట్టమవుతున్నాయి. అలాగే రైలు, విమాన సర్వీసులు కూడా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం తుపాను తీరానికి చేరుకోవడంతో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టాయి. నగరంలో కొన్ని చోట్ల నిలిచిన వర్షపు నీరు ఇంకిపోతోంది. దీంతో చెన్నై నగరం క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. ఈ పరిస్థితిలో బాధితులకు సాయం చేసేందుకు రాజకీయ సినీ ప్రముఖులు ముందుకొస్తున్నారు. మరోవైపు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కూడా ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తన అభిమానులందరూ స్వచ్ఛందంగా వచ్చి బాధితులను ఆదుకోవాలని కోరారు. మిగ్‌జాం తుఫాను భారీ వర్షాల కారణంగా ఎంతో మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీరు, ఆహారం వంటి కనీస వసతులు లేక వేలాది మంది నానాఅవస్థలు పడుతున్నారు. వరదల్లో ఎంతోమంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని కోరుతూ సోషల్‌మీడియాలో ఇంకా వారి ఆర్తనాదాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సమయంలో, బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో నా అభిమానులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నా అంటూ విజయ్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చాడు.

# ట్రైలరే ఇలా ఉంటే.. మరీ సినిమా

## ప్రేక్షకులను భయపెట్టిస్తున్నా పిండం

ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రం రాబోతోంది. అదే 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉపశీర్షిక. శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదలకు సిద్ధమవుతుండగా.. తాజాగా చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 3 నిమిషాల 45 సెకన్లు ఉన్న ఈ ట్రైలర్ ఆద్యంతం మేకర్స్ చెప్పినట్లుగానే భయపెట్టేస్తోంది. ఈశ్వరీ రావుతో 'మరణం అనేది నిజంగానే అంతమా?. మరణించిన తరువాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా?. కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా?. ఆ ఆత్మలు మనకు నిజంగానే హాని చేయగలవా?' అంటూ నిజ జీవితంలో కూడా ఎందరో తెలుసుకోవాలనుకునే ఆసక్తికర విషయాలను అవసరాల శ్రీనివాస్ అడగడంతో ట్రైలర్ ప్రారంభమైంది. చాలా కాలంగా ఎవరూ నివసించని ఒక ఇంటిలోకి హీరో శ్రీరామ్ కుటుంబం వస్తుంది. ఆ ఇంట్లో వారికి అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆత్మ ఆ కుటుంబానికి నిద్ర కూడా లేకుండా, ప్రాణ భయంతో వణికిపోయేలా చేస్తుంది. అలాంటి సమయంలో వారికి సాయం చేయడానికి వచ్చిన ఈశ్వరీ రావు 'మీ కుటుంబాన్ని వేధిస్తున్నది ఒక్క ఆత్మ కాదు' అని చెప్పడం మరింత ఉత్కంఠగా మారింది. అసలు అక్కడ ఏం జరుగుతుంది? ఆ ఆత్మల కథ ఏంటి? వాటి నుంచి శ్రీరామ్ కుటుంబాన్ని ఈశ్వరీ రావు రక్షించిందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ నడిచింది. ఇక ప్రారంభంలో అవసరాల శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం అన్నట్లుగా.. 'ఒక వస్తువుని తగలబెట్టినా, నరికినా, పూడ్చినా అది అంతమైపోతుందని మనం భ్రమపడతాం. కానీ ఆ వస్తువులోని అంతర్గత శక్తిని, ఆ ఎనర్జీని మనం ఎప్పటికీ నిర్మూలించలేం. ఇది శాశ్వత సత్యం' అని ఈశ్వరీ రావు చెప్పిన మాటతో ట్రైలర్‌ను ముగించిన తీరు ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కెమెరా పనితనం, నేపథ్య సంగీతం కానీ హారర్ చిత్రానికి తగ్గట్టుగా ఉన్నాయి. మొత్తానికి ట్రైలర్ చూస్తుంటే థియేటర్‌లో ప్రేక్షకులు అసలైన హారర్ అనుభూతిని పొందడం ఖాయమనిపిస్తోంది. ఈ ట్రైలర్‌తో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఇది యదార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్న కథ అని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని చిత్ర బృందం



చెబుతోంది. పిండం కథ ప్రస్తుతం అలాగే 1990 మరియు 1930 లలో.. ఇలా మూడు కాలక్రమాలలో జరుగుతుంది. స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి హైలైట్‌గా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు.

# ఎన్‌టిఆర్‌తో అన్నీ సినిమాలాగా తీయను : ప్రశాంత్ నీల్






కేజీఎఫ్ సినిమాతో కన్నడ సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాడు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఆ తర్వాత కేజీఎఫ్ 2తో గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను బద్దలు కొట్టేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో మరో ట్రెండ్ క్రియేట్ చేసే సలార్‌ను తెరకెక్కించాడు. ఈ సినిమా డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ 31 సినిమా చేయనున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ క్రేజీ కాంబో షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..ఎప్పుడెప్పుడు సినిమా నుంచి అప్?డేట్‌లు వస్తాయా అని తారక్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి నీల్ ఒక సాలిడ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ప్రస్తుతం సలార్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ప్రశాంత్ నీల్ రీసెంట్?గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ 31 ప్రాజెక్ట్ గురించి చర్చ రాగా.. నీల్ మాట్లాడుతూ.. సినిమా స్టోరీ లైన్ గురించి ఓ హింట్ ఇచ్చాడు. ఈ సినిమా నా ముందు సినిమాలకంటే భిన్నంగా ఉంటుంది. నేను సినిమా జానర్? గురించి మాట్లాడను. కానీ, ఫ్యాన్స్ అందరూ ఇది యాక్షన్ ఫిల్మ్ అని అనుకుంటున్నారు. అయితే ఆడియన్స్‌కు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఇది వరకు లాగా కాకుండా ఈ సినిమాను కొత్త జానర్ కథతో తెరకెక్కిస్తున్నా. ప్రేక్షకులకు దగ్గరయ్యే విధంగా కథ ఉంటుంది అని నీల్ చెప్పుకోచ్చారు. దీంతో సోషల్ మీడియాలో తారక్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.



# సల్మాన్‌ఖాన్‌తో స్టెప్పులేసిన సిఎం మమత బేనర్జీ

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్టేజ్‌పై చిందేశారు. పలువురు బాలీవుడ్ స్టార్ నటులతో కలిసి వేదికపై కాలు కదిపారు. 29వ కోల్‌కతా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇటీవలే అట్టహాసంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. పశ్చిమబెంగా రాష్ట్ర సమాచార, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కేఐఎఫ్ఎఫ్ (ఐఎఈఈ) వేడుక గత మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు దీదీతోపాటు ముఖ్య అతిథులుగా బాలీవుడ్ స్టార్ నటులు సల్మాన్ ఖాన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హా, క్రికెటర్ సౌరభ్ గంగూలీ తదితరులు హాజరయ్యారు. వేడుకను కేఐఎఫ్ఎఫ్ థీమ్ సాంగ్‌తో ప్రారంభించారు. ఆ వెంటనే స్టేజ్‌పై ఉన్న సల్మాన్.. దీదీని డ్యాన్స్ చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేశారు. దీంతో దీదీ వేదికపై కాలు కదిపి అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# తెలంగాణ మంత్రిగా జనహృదయనేత దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**- ఎల్బీ స్టేడియంలో ఆర్థికశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం**

**- కాంగ్రెస్ కంచుకోట మంథని ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ నేత**

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కీలక నాయకుడు**

(తేజవ్యాస్ బెస్త-ప్రశ్న న్యూస్ స్టేట్ బ్యూరో)





తెలంగాణ కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ మేరకు గురువారం ఎల్బీ స్టేడియంలో అట్టహాసంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ క్రమంలోనే మంథని ఎమ్మెల్యేగా భారీ విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రం ఆర్థిక శాఖ మంత్రిగా ప్రమాణం చేశారు. దీంతో ఈటెల రాజేందర్, హరీశ్ రావు తర్వాత తెలంగాణ ఫైనాన్స్ బాధ్యతలను నిర్వర్తిస్తున్న మూడో మంత్రిగా నిలవనున్నారు. హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏఐసీసీ పర్యవేక్షకులు మానిక్ రావ్ ఠాక్రే, బోస్ రాజు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

## దుద్దిళ్ల శ్రీధర్ బాబు : తెలంగాణ ఆర్థిక మంత్రిత్వ శాఖ

మంథని నియోజకవర్గం
పెద్దపల్లి జిల్లా
విద్యార్హత - పొలిటికల్ సైన్స్
రాజకీయ అరంగేట్రం - 1999
ఎమ్మెల్యేగా - 1999, 2004, 2009, 2018, 2023
మంత్రి శాఖ : ఉమ్మడి ఏపీలో పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు

## లీగల్ మెట్రాలజీ, శాసనసభ వ్యవహారాల మంత్రి

మంథని అసెంబ్లీ నియోజకవర్గం :
కమాన్ పూర్
మంథని
ముత్తారం
మహాముత్తారం
మహాదేవ్ పూర్
రామగిరిజి
మల్హర్‌రావు
పలిమెలజి

## శ్రీపాదరావు వారసుడిగా ఎంట్రీ..

1999లో శ్రీపాదరావు తనయుడిగా శ్రీధర్ బాబు రాజకీయం అరంగేట్రం చేశారు. అనతికాలంలోనే జనం మెచ్చేలా తనకంటూ సొంత పని తీరును కలిగి ఉన్నారు. ఈ సందర్భంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో కాంగ్రెస్ పార్టీ ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలోకి వచ్చింది. మరోసారి 2009లోనూ మంథని ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. ఇక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన కొత్తలో 2014లో అనూహ్యంగా ఓటమి చెందారు. అయినప్పటికీ మరుసటి ఎన్నికలు ముందస్తులో భాగంగా జరగ్గా 2018లో విజయదుందుభి మోగించారు. ఇక 2023లో మళ్లీ గెలిచి తెలంగాణ రాష్ట్రంలో తొలి కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## 1999లో టిడిపిపై జయకేతనం..

1999లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి అసెంబ్లీ బరిలోకి దిగిన శ్రీధర్‌బాబు, టీడీపీ అభ్యర్థి చందుపట్ల రామిరెడ్డిపై 15, 271 ఓట్లతో గెలుపొందారు. మావోయిస్టు (పీపుల్స్‌వార్) నక్సలైట్లు తన తండ్రి శ్రీపాదరావును 1999 ఏప్రిల్ 13న కాల్చిచంపారు. శ్రీపాదరావు మరణానంతరం రాజకీయ రంగప్రవేశం చేసిన శ్రీధర్‌బాబు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు.

## 2004లో టీడీపీపై గెలుపు..

2004 అసెంబ్లీ ఎన్నికల్లో మంథని కాంగ్రెస్ బరిలో నిలిచిన శ్రీధర్ బాబు తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం అభ్యర్థి కల్వసోమాపుర సత్యనారాయణపై 42,560 ఓట్ల అధిక్యంతో విజయ దుందుభి మోగించారు. సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2004 నుంచి 2009 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా, ప్యానెల్ స్పీకర్‌గా, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## 2009లో టీఆర్ఎస్‌పై గెలుపు..

టీడీపీ, టీఆర్ఎస్ మహాకూటమి తరఫున 2009 ఎన్నికల్లో తెరాస పక్షాన రౌతు కనకయ్యపై మరోసారి శ్రీధర్ బాబు గెలుపొందారు. ఇదే ఎన్నికల్లో బీజేపీ శశిభూషన్ కాచే, ప్రజారాజ్యం పుట్ట మధు, లోక్‌సత్తా సంపత్ ఓటమి పాలయ్యారు.





## హ్యాట్రిక్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి..

మంథని తరఫున మూడోసారి గెలుపొందిన శ్రీధర్‌బాబుకు 2009లో మంత్రి పదివి వరించింది. ఈ మేరకు వైఎస్ ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ, ప్రవాసాంధ్రుల శాఖ మంత్రిగా ఎంపికయ్యారు. వైఎస్ మరణానంతరం రోశయ్య ప్రభుత్వంలో అవే మంత్రిత్వ శాఖలతో కొనసాగారు.

## ఉవ్వెత్తున ఎగసిన ఉద్యమంలో..

ఇక ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన సమయంలో ముఖ్యమంత్రిగా ఛార్జ్ తీసుకున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంలో శాసనసభ వ్యవహారాలశాఖ, పౌరసరఫరాల శాఖలను నిర్వర్తించారు. అయితే ఉద్యమం కారణంగా సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఏకపక్షంగా శ్రీధర్ బాబు వద్ద ఉన్న శాసనసభ వ్యవహారాల శాఖను తొలగించి వాణిజ్య పన్నుల శాఖకు మార్చేశారు.

## తెలంగాణ కోసం మంత్రి పదవులకు గుడ్ బై..

ఓ వైపు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో చర్చకు వచ్చే క్రమంలో తెలంగాణ బిడ్డను కీలకమైన శాసనసభ వ్యవహారాల శాఖ నుంచి తప్పించడంపై శ్రీధర్‌బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అసంతృప్తి జ్వాలలతో మంత్రి పదవులకు రాజీనామా చేసేశారు.

## 2018లో టీఆర్ఎస్‌పై భారీ విజయం..

తెలంగాణ అసెంబ్లీకి ముందస్తు ఎన్నికల్లో భాగంగా శ్రీధర్ బాబుకు 89 వేల 045 ఓట్లు వచ్చాయి. కారు గుర్తు అభ్యర్థి పుట్ట మధుకు కేవలం 72 వేల 815 ఓట్లు వచ్చాయి. ఫలితంగా శ్రీధర్‌బాబు 16 వేల 230 ఓట్ల భారీ మెజారిటీతో విజయ తీరాలకు చేరారు.

## 2023లో బీఆర్ఎస్' చిత్తు..

తెలంగాణ మూడో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన శ్రీధర్ బాబు, మరోసారి భారీ విజయం సాధించారు. ఈ మేరకు చేతి గుర్తు అభ్యర్థిగా 1,01,796 ఓట్ల రాగా పుట్టా మధుకు 71,321 ఓట్లు వచ్చాయి. 30,475 ఓట్ల మెజార్టీతో విజయం సాధించి మంథని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఈ క్రమంలోనే గురువారం ఆర్థికశాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణం చేసిన రోజే, డా. బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశం నిర్వహించారు.


# ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సాబ్ మీరైనా కనుకరించండి

**- రోడ్డు దుస్థితి బాగుపరచండి**



**బోధన్ (ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా రుద్రూర్ నుంచి బోధన్ వెళ్లే ప్రధాన రహదారి ఘన్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద సుమారు కిలో నుంచి రెండు కిలోమీటర్ల వరకు గుంతల మయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, ఏండ్లు గడుస్తున్నా ఈ రోడ్డు దుస్థితి బాగుపరచడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మీరైనా ఈ రోడ్డు దుస్థితిపై దృష్టి పెట్టి బాగుపరచాలని ప్రయాణికులకు వాహన దారులకు ప్రజలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు దుస్థితి బాగు లేక అనేకమంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అత్యవసర పరిస్థితిలో అనేక అవస్థలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరక ప్రయంగా మారిన ఈ రోడ్డును బాగుపరచాలని పలువురు మీడియా ద్వారా సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేకు తమ గోడను విన్నవిస్తున్నారు. తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తున్నారు గాని శాశ్వత పరిష్కారం చేయడం లేదని ప్రజలు పలురువాపోతున్నారు. దుమ్ము ,ధూళి వాహనపుదారులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కల్పిస్తుందని దీనిపై అధికారులు ,పాలకులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైలం ఇష్టకామేశ్వరి ఫారెస్ట్ గేట్ వాచర్‌పై ఎలుగుబంటి దాడి





**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం సమీపంలోని ఇష్టకామేశ్వరి మార్గంలో ప్రొటెక్షన్ వాచర్ పై ఎలుగుబంటి దాడి దారుణమైన ఘటన చోటు చేసుకుంది ఈ ఎలుగుబంటి దాడిలో ప్రొటెక్షన్ వాచరు చెవుల వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు ఇష్టకామేశ్వరి వద్ద విధులను పూర్తి చేసుకొని సున్నిపెంటకు వస్తున్న క్రమంలో ఒక్కసారిగా ఎలుగుబంటి దాడి చేసింది ఎలుగుబంటి దాడి చేసి వెంకటేష్ ని అక్కడే వదిలేసి అడవిలోకి వెళ్లిపోవడంతో కొద్దిసేపటికి తేరుకున్న బాధితుడు మోటార్ సైకిల్ సహాయంతో రోడ్డు మార్గంలో ఉన్న ప్రొటెక్షన్ సెంటర్ వద్దకు వెంకటేష్ చేరుకోగా తీవ్రంగా రక్తస్రావ గాయలతో ఉన్న వెంకటేష్ను హుటాహుటిన సుండిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు తీవ్ర గాయాలైన వెంకటేష్ కు ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలిస్తున్న అటవీశాఖ అధికారులు వైద్యులు తెలిపారు.

# తన పదవీకాలంలో రేవంత్ రెడ్డి విజయవంతం కావాలని కోరుకుంటున్నా

**- తెలంగాణలో ముగిసిన అసెంబ్లీ ఎన్నికలు**

**- నేడు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డి**

**- అభినందనలు తెలిపిన బండి సంజయ్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఇటీవల ముగిసిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ చేతిలో ఓటమిపాలయ్యారు. కరీంనగర్ బరిలో తాను ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ గద్దె దిగడం పట్ల ఆయన సంతోషంగా ఉన్నారు. ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో బండి సంజయ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "తెలంగాణ ముఖ్యమంత్రిగా పదవీప్రమాణం చేసిన రేవంత్ రెడ్డి గారికి అభినందనలు. ఆయన మంత్రివర్గ సహచరులకు కూడా శుభాకాంక్షలు తెలుపుకుంటున్నా. వారు తమ పదవీకాలంలో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.

# రేవంత్, ఇతర మంత్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు

**- తెలంగాణలో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం**

**- హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని**

**- ఆకాంక్షించిన హరీశ్**

**కాసేపట్లో ప్రారంభం కానున్న తొలి కేబినెట్ సమావేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ నూతన ముఖ్యమంత్రి, 11 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కాసేపట్లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశం జరగనుంది. సచివాలయంలో ఈ సమావేశం జరగబోతోంది. మరోవైపు రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి గారికి, ఉప చేసిన భట్టి విక్రమార్క గారికి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన భట్టి విక్రమార్క గారికి, మంత్రులుగా ప్రమాణం చేసిన వారందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని ఆకాంక్షిస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు.

# వికలాంగురాలు రజనీకి తొలి ఉద్యోగం

**- నియామక పత్రం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డి తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను తప్పక అమలు పరిచే అభయ హస్తంపై తొలి సంతకం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దివ్యాం గురాలైన రజినికి ఉద్యోగం ఇస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి రజిని ఉద్యోగ నియామక ఫైల్‌పై రెండో సంతకం చేశారు. అనంతరం ఉద్యోగ నియా మక పత్రాన్ని దివ్యాం గురాలైన రజినికి అందజేశారు. అలాగే జ్యోతిరావు పూలే ప్రజా భవన్ ప్రగతి భవన్లో శు క్రవారం ఉదయం 10 గంటలకు ప్రజా దర్బార్ నిర్వహిస్తామని అన్నారు. దానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588